నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం ఫిబ్రవరి 28, 2025

మహిళలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని రోల్లకల్‌లో మహా శివరాత్రి సందర్భంగా శంభునిగుడిలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా కీ.శే. నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజాగౌడ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతులు మూడుదేవి, సంకినేని లలిత, మడ్డి అక్షయ, మూడు సుష్మిత, గాజుల హన్సిక, మూడు అఖిల్, ద్వితీయ బహుమతి పొందిన మహిళలు మడ్డి దీక్ష, మూడు అర్చన, బొమ్మెర అశ్విని, శాంతి, మడ్డి శారద, బానోత్ అనిల్ బహుమతులు పొందినట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపు ఖాయం

టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ వరంగల్



నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో టీఎస్ యూటీఎఫ్ గెలుపు ఖాయమని టీఎస్ యూటీ ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. వరంగల్ రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇస్లామియా జూనియర్ కాలేజ్ పోలింగ్ బూత్ వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి పోలింగ్ కేంద్రాల ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేశానని తెలిపారు. ఉపాధ్యాయులందరూ తనకే ఓటు వేసి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సుజన్‌ప్రసాదరావు, కార్యదర్శులు కె.రమేష్, కె.రవీందర్, డి.సమ్మక్క, జి.కరుణాకర్, ఎస్.రమేష్, డి.రవీందర్, హరిప్రసాద్, బదావత్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి యారా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతం

కొలహలంగా పోలింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి




నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. మధ్యాహ్నం 2.00 గంటల వరకు పోలింగ్ 69.61 శాతం నమోదు కావడం గమనార్హం. సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ మరింత పెరిగే అవకాశముంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హన్మకొండ, వరంగల్ నగరాల్లోనే ఓట్లు అధికంగా వుండడంతో యుటిఎఫ్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నగరంలోనే పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించి పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ తన మద్దతుదారులకు సూచనలిస్తూ ముందుకు సాగుతూ కనిపించారు. అత్యధిక ఓటర్లున్న ఉమ్మడి వరంగల్ ప్రధానంగా నగరంలోనే ఆయన ఫోకస్ పెట్టినట్టు కనిపించింది. ప్రధాన అభ్యర్థులందరూ నగరంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పూల రవీందర్, పులి సరోత్తంరెడ్డి, పింగిళి శ్రీపాల్‌రెడ్డి, సుందర్‌రాజ్‌యాదవ్ తదితరులంతా నగరంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మధ్యాహ్నం 12.00 గంటలకు నియోజకవర్గ వ్యాప్తంగా 35 శాతం పోలింగ్ జరిగింది. హన్మకొండ, వరంగల్ నగరాల్లో పోలింగ్ కేంద్రాల ఎదుట అభ్యర్థుల మద్దతుదారులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఓటర్లను అభ్యర్థించడం కనిపించింది. బిజెపి నేతలు హడావుడి చేయడం కనిపించింది. సిపిఐ (ఎం), ఇతర టీచర్ సంఘాల నేతలు సాదాసీదాగా ప్రచారం నిర్వహించడం కనిపించింది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాకతీయ డిగ్రీ కాలేజీలో 4పోలింగ్ కేంద్రాలుండడంతో ఎన్నికల హడావుడి స్పష్టంగా కనిపించింది. అభ్యర్థుల అనుచరులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మోహరించడంతో హన్మకొండ ఎసిపి దేవేందర్‌రెడ్డి స్వయంగా అక్కడ మకాం వేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. ఇందులో హన్మకొండ జిల్లాలో మధ్యాహ్నం 2.00 గంటలకు 69.61 శాతం పోలింగ్ నమోదైంది. వేలేర్ మండలంలో అత్యధికంగా 93.33 శాతం పోలింగ్ నమోదు కాగా, శాయంపేటలో అత్యల్పంగా 63.77 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. హన్మకొండలో ఐదు పోలింగ్ కేంద్రాలలో మధ్యాహ్నం 12.00 గంటల నాటికే సుమారు 42 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 2.00 గంటల వరకు 69.61 శాతం పోలింగ్ రికార్డయ్యింది. హన్మకొండ నగరంలోని ఐదు పోలింగ్ కేంద్రాల్లో వరుసగా 71.36 శాతం, 68.61, 63.49, 68.95, 69.17 శాతం పోలింగ్ నమోదు కాగా, కాజీపేటలో 71.32 శాతం పోలింగ్ నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎల్కతుర్తి మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ సరళిని స్వయంగా పరిశీలించి, బందోబస్తుకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లాల వారిగా	పోలైన్ ఓట్లు--	మొత్తం ఓటు--	పోలింగ్ శాతం
1 వరంగల్.	2214	2352.	94.13
2. హన్మకొండ.	4780	5215	91.66
3. మహబూబాబాద్	1571	1663	94.47
4.జనగాం	945	1002	94.31
5. ములుగు.	583	628	92.83.
6.భూపాలపల్లి.	308	329	93

అందని సన్న వడ్ల బోనస్..!

అన్నదాతల ఎదురు చూపు

- -నెలలు గడుస్తున్నా బోనస్ అందని వైనం
- -కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- -స్పష్టత ఇవ్వని సంబంధిత అధికారులు
- -ప్రభుత్వం స్పందించి బోనస్‌లు అందించాలని వేడుకోలు



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించే సన్న ధాన్యానికి క్వింటాకు 500రూపాయలు బోనస్ అందిస్తామని, రైతులు దళారుల నమ్మి మోసపోవద్దని పాలకులు సూచించడంతో రైతులు పండించిన ధాన్యాలను ప్రభుత్వానికి విక్రయించారు. కాగా నెలలు గడుస్తున్న రైతుల ఖాతాలలో బోనస్ జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి పంట సాగు మొదలై నెల రోజులు దాటుతున్న వర్షాకాలం పండించిన పంటకు బోనస్ రూపాయలు అందకపోవడం గమనర్హం. యాసంగి పంట సాగుకు అప్పులు తేవాల్సిన పరిస్థితి రైతులలో నెలకొన్నదని మనోభావం వ్యక్తం చేస్తున్న తీరు మండలంలో నెలకొంది. వివరాల్లోకి వెళితే.. మండలానికి తలాపున పాకాల సరస్సు, సరిపడా పంట సాగు నీరు ఉండడంతో మండలం ధాన్యాగార కేంద్రంగా పేరుగాంచింది. ఆయకట్టులో సుమారు 30వేల ఎకరాల వరకు వరి పంట సాగు రైతులు చేస్తున్నారు. కాగా ఇదే తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వరి ధాన్య సేద్యానికి ప్రోత్సాహకంగా క్వింటాకు 500రూపాయలు బోనస్ అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలకు హామీ నెరవేరక పోవడంతో, గత వర్షాకాలం నుండి హామీ అమలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొదటగా ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించిన రైతులకు వారం రోజుల దాటమునుపే ధాన్యం రూపాయలతో పాటు.. బోనసులు సైతం రైతుల ఖాతాలలో జమ అయ్యాయి... ఈ సమాచారం అందుకున్న స్థానిక రైతులు బోనస్ వెంటనే అందుతుందని ఉద్దేశంతో ప్రభుత్వానికి ధాన్యాన్ని విక్రయించారు. కాగా ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్న ప్రభుత్వం బోనస్ రూపాయలు అందకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కేవలం 60శాతం మంది రైతులకు మాత్రమే బోనస్ అందినట్టు ఇంకా 40శాతం మంది రైతులకు ప్రభుత్వం బోనస్ అందించాల్సి ఉందని సమాచారం. ఈ విషయమై రైతులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసినా ఫలితం లేదని, కచ్చితమైన సమాచారం సంబంధిత అధికారులు అందించడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి బోనస్ రూపాయలను రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందించి బోనస్ అందించాలి



ఐదెకరాలలో సన్నధాన్యం సాగు చేశాను. మొత్తం 96క్వింటాల ధాన్యాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించాను. రోజులు గడుస్తున్నా బోనస్ మాత్రం నా ఖాతాలో జమ కాలేదు. ప్రతిరోజు అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ ప్రదిక్షణల చేస్తున్న ఫలితం లేదు. ప్రభుత్వం స్పందించి బోనస్ అందించాలి.

వీరమల్ల రాములు (రైతు, ఖానాపురం)

బోనస్ వస్తుందని సన్న ధాన్యం సేద్యం చేశాం



ప్రభుత్వం సూచించిన విధంగా సన్న ధాన్యం సేద్యం చేస్తే బోనస్ వస్తుందని గిట్టుబాటు ధర అందుతుందని ఎంతో ఆశతో ఏడు ఎకరాలలో వరి సాగు చేశాం.. పండించిన 220 క్వింటాలను ప్రభుత్వానికి విక్రయించాం.. మూడు నెలలు కావస్తున్నా బోనస్ జమ కాలేదు. అధికారులు వెంటనే స్పందించి మా ఖాతాలలో బోనస్ జమ చేయాలి.

జ్యోతుల పెద్ద భిక్ష్యం (రైతు, పెద్దమ్మగడ్డ

మూడు నెలలు గడుస్తున్నా బోనస్ జమ కాలేదు



నాకున్న రెండు ఎకరాల భూమిలో సాగుచేసిన సన్నధాన్యం 28క్వింటాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించాను. 28క్వింటాల ధాన్యానికి గాను 14వేల రూపాయలు రావాల్సి ఉంది.. ధాన్యం విక్రయించి మూడు నెలలు కావస్తున్న బోనస్ జమ కాలేదు.. అధికారులను అడిగితే, పడతాయని సమాధానం చెబు తున్నారు. కానీ జమ కావడం లేదు.

తూనం స్వామి (రైతు, ఖానాపురం)

బోనస్ కోసం భూమి కౌలుకు తీసుకొని సాగు చేశా



ప్రభుత్వం సన్న ధాన్యానికి బోనస్ అందిస్తాం అని తెలపడంతో మాటువీరారం సమీపంలో రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సన్నధాన్యం సేద్యం చేశాను. పండించిన 40 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వానికి విక్రయించాను.. నెలలు గడుస్తున్నా ఖాతాలో బోనస్ జామ కాలేదు.. ప్రభుత్వం స్పందించి బోనస్ అందించాలని వేడుకుంటున్నాను.

లావుడ్య భద్రు.. జోజిపేట గ్రామం

ఆధ్యాత్మిక భావనతోనే మానసిక ప్రశాంతత

- పీసీసీ కార్యదర్శి మొహమ్మద్ అయూబ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆధ్యాత్మిక భావన వల్ల మనుషులలో మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ కార్యదర్శి మొహమ్మద్ అయుబ్ అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ 20వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన మజీతే థక్వ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయుబ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డబ్బులే పరావదిగా జీవిస్తున్న తరుణంలో ఒక మసీదు నిర్మాణం చేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. మసీదు నిర్మాణంలో భాగస్వాములైన వారికి, సహకరించిన కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మజీద్ థక్వ కమిటీ ప్రతినిధులు ఆయుబ్ ను ఘనంగా సన్మానించారు.

జాతీయ కౌన్సిల్ సభ్యునిగా యాదగిరి ఎన్నిక

నవతెలంగాణ కాశిబుగ్గ



ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ అఫ్ ట్రేడ్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా వరంగల్ నగరానికి చెందిన ఏఐసిసిటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి యాదగిరి ఎన్నికయ్యారు. గత మూడు రోజులుగా న్యూఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ టీయూ జాతీయ మహాసభలు బుధవారంతో ముగిసాయి. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోగా జాతీయ కౌన్సిల్ సభ్యులుగా అక్కెనపల్లి యాదగిరి తోపాటు ఏఐసీసీటియు రాష్ట్ర కార్యదర్శి రొయ్యల రాజు ఉపాధ్యక్షుడు కాజా మొహీనుద్దీన్ లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ ఈనెల 24,25, 26వ తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన జాతీయ మహాసభలలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కీలకమైన కర్తవ్యాలను తీసుకోవడం జరిగిందన్నారు.

కళాకారులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట



భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ కళారంగంతోనే సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఈ నెల 22నుంచి జరిగిన రాష్ట్రస్థాయి 51నాటక పోటీలు ముగింపు సందర్భంగా కళాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట భారతీయ నాటక కళాసమితి విశిష్ట సేవలు, 50ఏళ్లుగా కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వర్ధన్నపేటలోని ఎస్ఎస్ఎస్ కళావేదికలో భారతీయ నాటక కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 51వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటికల పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.భారతీయ నాటకలను బ్రతికిస్తున్న కళ సమితి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. తనవంతు సహాయంగా తల్లిదండ్రుల పేరుపైన భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసి రెండు లక్షల రూపాయలను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆధునిక యుగంలో యువత, పిల్లలు, మహిళలు సైతం టీవీ, సినిమాలు, సెల్‌ఫోన్లకు బానిసై మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కళాకారులు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలో దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ అభివద్ధి కమిటీకి కొంకపాకకు చెందిన బొమ్మెర వీరాస్వామి-మల్లికంబ వారి కొడుకులు, కోడల్లు కుమారస్వామి- యమున, కనకస్వామి - రజిత (కీ.శే) రూ.10116 విరాళముగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు గురువారం తెలిపారు.



అంప్లీఫైర్,సౌండ్ బాక్సులు వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని చాంప్లతండా వాసుల కోరిక మేరకు మహాశివరాత్రి పండుగ సందర్భంగా అంప్లిపయర్, సౌండ్ బాక్సులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ కిషన్‌నాయక్ అందించారు. మహాశివరాత్రి సందర్భంగా జాగారణ చేసిన ఆడపడుచులందరికీ పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తండా వాసులు గూగులోత్ కిషన్ నాయక్‌ను శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి.ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించను న్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8గంటలకు ప్రారంభ మైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడంతో పాటు సెంట్రల్ డీసీపీ షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్‌బాక్స్‌లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందో బస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

నెక్కొండ : నెక్కొండలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా సాగింది. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోని 34 పొలింగ్ కేంద్రంలో 71మంది ఉపాధ్యాయులకు గాను 69 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై మహేందర్, ట్రైనీ ఎస్సై మహేశ్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తాసిల్దార్ రాజ్ కుమార్, ఆర్ ఐ నరేందర్లు ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయుడు వెంకన్న ఆటోలో కర్రతో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పర్వతగిరి : వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బూత్ నెంబర్ 38లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ ఎన్నికల్లో మొత్తం 39మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 38మంది ఓటు వేసినట్లు 99 శాతం పోలింగా జరిగినట్లు తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు స్థానిక సి ఐ రాజ గోపాల్,ఎస్సై బి ప్రవీణ్ కుమార్‌లు శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

ఖానాపురం : మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలను ఏర్పాటు చేశారు. మండలంలో 73 మంది ఓటర్లు ఉండగా 69 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారుల పర్యవేక్షణలో, పోలీస్ సిబ్బంది బందోబస్తు మధ్యలో ఓటర్లు తమఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించున్నారు.

వర్ధన్నపేట : ఎమ్మెల్సీ పోలింగ్ వర్ధన్నపేట మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 46 ఓట్లు ఓటర్లు ఉండగా 45 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు వర్ధన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన పోలింగ్ సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉపాధ్యాయ ఓటింగ్ ఎమ్మెల్సీ అర్హులలో తక్కువశాతం ఓటర్లుగా ఎన్రోల్మెంట్ చేసుకోక పోవడంతో మొత్తం ఓటర్లు 46మంది వర్ధన్నపేట మండలంలో ఉండడంతో నలభై ఐదు మంది వారు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పోలింగ్ సరళిని సత్తన్నపేట తాసిల్దార్ విజయసాగర్, ఆర్ఐ అసిఫ్ ఎస్సై రాజు,పోలీసులు పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు పోలింగ్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ 40లో 95శాతం ఓట్లు పోలైనట్టు పిఓడి రమేష్ తెలిపారు.ఉదయం నుండి సాయంత్రం పోలింగ్ సమయం వరకు మందకోడిగా పోలింగ్ జరిగింది. మొత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 63 ఓట్లుకు గాను 60 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరలని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ, రూరల్ సీఐ సాయి రమణ, ఎస్సై గోవర్ధన్, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

బాధితుడికి మాజీ సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ముంజలకుంటతండా పరిధిలోని మంగల్ బోడు తండాకు చెందిన గుగులోతు శంకర్ గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ వరంగల్ మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.ఈక్రమంలో గురువారం ఇస్లావత్‌తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్‌నాయక్ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ గణేష్‌నాయక్, ధరంసోత్ బొంద్యాలు నాయక్ తదితరులు ఉన్నారు.



కేడీసీ పోలింగ్ కేంద్రంలో నర్సిరెడ్డి సందర్శన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనంకొండ కాకతీయ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిగురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల గుర్తింపు కార్డు పరిశీలించి లోపలికి అనుమతించాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.



చేనేత హస్తకళలను ప్రోత్సహించాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

చేనేత హస్త కళలు పురాతనమైనవని, విభిన్న రూపాల్లో సంప్రదాయాలను చాటే చేనేత హస్తకళలను అందరూ ఆదరించి ప్రోత్సహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండలోనిఎన్ఐటి రోడ్డులో గల తార గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్ ప్రదర్శన, అమ్మకం స్టాళ్లను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని,ప్రతి ఒక్కరూ ప్రదర్శనను సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి,సింగారపు రవి ప్రసాద్, నాయకులు రఘుపాల్‌రెడ్డి, పవన్ కుమార్, చేనేత హస్తకళల నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.



రావణా వాహన సేవలో ఐలోని మల్లన్న

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గోరోజు గురువారం రావణ వాహనసేవలో దేవాలయ మాడ వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యాహ్నికము, బలిహరణ ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చ కులు, పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ అర్చకులు నందనం భాను ప్రసాద్‌శర్మ,నందనం మధుశర్మ, పాతర్లపాటి నరేష్‌శర్మ, శ్రీనివాస్, దే వేందర్, అర్చక సిబ్బంది పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. సాయంత్రం రథోత్సవం పురవీధిసేవ, రథాంగహోం ఉందని తెలిపారు.



బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎమ్మెల్యేల కోటాలో ఎన్నికలు జరగబోతున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. హనంకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ ఎమ్మెల్యేల కోటాలో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని, సామాజిక న్యాయంలో భాగంగా ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఎంబీసీలకు సంచార జాతులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిమండలి శాసనసభలో రాజ్యసభలో లోక్‌సభలో ప్రాతినిధ్యం లేని ఎంబిసి, సంచార జాతులకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత చట్టసభలలో నామినేటెడ్ పదవులలో అత్యంత వెనుకబడిన వర్గాలకు సంచార జాతులకు ప్రాతినిధ్యం దక్కటం లేదని, కాబట్టి ఈసారి ఎమ్మెల్సీల ఎంపికలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు దారా బోయిన సతీష్, ఎర్ర బొజ్జు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి 'వెంకట్‌స్వామి'

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్, ఖమ్మం ,నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి జరుగుతున్న ఎలక్షన్లలో కాజీపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూని యన్ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి గురువారం ఓటు హక్కును విని యోగించుకున్నారు.

ఎడ్ల పందాలు నిర్వహించిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎలాంటి అనుమతులు లేకుండా ఎడ్ల పందాలు నిర్వహించి ఆటో ఢీ కొట్టిన సంఘటనలో, పలువురుపై కేసు నమోదు చేసినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... ఈనెల 26న ఎల్కతుర్తి గ్రామ శివారులో కొంతమంది ఎలాంటి పర్మిషన్ లేకుండా, ఎడ్ల బండ్ల పందెంలు పెట్టుకొని ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ రోడ్డు వైపు రోడ్లపై వెళ్తున్న క్రమంలో సత్య సాయి గార్డెన్ దగ్గరలోని పెట్రోల్ బంక్‌లో ఆటోలో అయిత సంపత్ అనే ఆటో డ్రైవర్ డీజిల్ పోసుకొని బయటకి వస్తున్న ఎడ్ల పందెంలోని ఎడ్లబండి ఆటోకు తగిలి అద్దం పగిలి ఆటో డ్యామేజ్ అయింది. దీంతో అసలు విషయం బయటపడింది. వివిధ గ్రామాలకు చెందిన 12 మంది వ్యక్తులు వారి వారి ఎద్దులతో ఎడ్ల బండ్లు కట్టి ఎడ్ల బండ్లతో పోటీలు నిర్వహించారని, ఇందులో పాల్గొన్న కందుగులకు చెందిన బెల్లి శ్రీధర్, మేడిపల్లి ఎల్లస్వామి, ముస్కే మహేష్, బావు బిక్షపతి, సంగం సతీష్, పోతిరెడ్డి అరుణ్, దండెపల్లికి చెందిన ఎలబోయిన రాజు. వీర నారాయణపూర్‌కు చెందిన గొర్రె ఎర్రయ్య, దేవనూరుకు చెందిన గ్యారంపల్లి పవన్, శంభునిపల్లికి చెందిన నా రెడ్డి వంశీ, ముల్కనూరుకు చెందిన చేపూరి కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ఆటో డ్రైవర్ ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి రూ.24000నగదు, 12 సెల్ ఫోన్‌లను స్వాధీనపరచుకొన్నట్టు తెలిపారు.

ఎల్కతుర్తి ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో సీపీ పరిశీలన

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా సందర్శించి పోలీస్ బందో బస్తుతో పాటు మౌలిక వసతుల ఏర్పాట్లను సీపీ పరిశీంచారు. ఈ కేంద్రంలో ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత పోలింగ్ బాక్స్‌లను కరీంనగర్ వెళ్లే వరకు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్, ప్రొఫెషనర్ ఎస్సై గోవర్ధన్, ఉన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. కాకతీయ డిగ్రీ కాలేజీలో నాలుగు బూత్ సెంటర్లో మొత్తం ఓట్లు2452 ఉండగా 2207 ఓట్లు పోలయ్యాయి 90 శాతం ఎన్నికల అధికారి తెలిపారు.

పరకాల : వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు పరకాల సబ్ డివిజన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రశాంతమైన వాతావరణంలో ఓటింగ్ ముగిసినట్లు ఎఇఆర్‌ఓ, ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ వెల్లడించారు.డివిజన్ పరిధిలోని ఐదు పోలింగ్ బూత్‌లలో 362 ఓటర్లకుగాను 345 టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకోగా అందులో మహిళా టీచర్లు 98, పురుషులు 246 మంది ఉన్నారు. 95.304శాతం నమోదైంది.ఎన్నికలను పరకాల సబ్‌డివిజన్ పరిధిలో పరకాల ఆర్డిఓ ఆయా తహసీల్దార్లతో కలిసి పర్యవేక్షించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేశారు.

వేలేరు : వేలేరులో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసింది. ఆర్డిఓ రమేశ్ రాథోడ్, కాజిపేట్ ఏసిపి తిరుమల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం వేలేరు మండలం నుండి ఉపాధ్యాయులు 15మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. వీరందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 100శాతం పోలింగ్ నమోదయింది.



శాయంపేట : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ప్రశాంతంగ ముగిసాయి.ఈ సందర్భంగ పరకాల ఆర్డీఓ నారాయణ, పరకాల ఏసీపీ సతీష్ బాబులు ఎన్నికల సరళిని పరిశీలించారు. మండలంలోని 69మంది ఓటర్లు ఉండగ 68ఓట్లు పోలైనట్లు ఆర్డీఓ నారాయణ తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ సిఐ రంజిత్‌రావు, ఎస్సై జక్కుల పరమేష్ సిబ్బంది భారీ బందోబస్త్ నిర్వహించారు.

దామెర : మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్వహించిన నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 38. కాగా పోలైన ఓట్లు35. ఇందులో 6స్త్రీల ఓట్లు కాగా మిగతా 29 పురుషుల ఓట్లు వినియోగించుకున్నారు. మొత్తము 92.1 శాతం ఓట్లు నమోదయింది.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ నెంబర్ 30లో అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 69 కాగా ఎన్నికల్లో వంద శాతం ఓట్లు నమోదైనట్లు స్థానిక తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ ఆర్ సంతోష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు ఎన్నికల ప్రక్రియ పూర్తవడంతో, ఎన్నికల సామాగ్రితో పాటు నిర్వహణ సిబ్బందిని జిల్లా కేంద్రానికి తరలించినట్లు తహసీల్దార్ తెలిపారు.

నేటి నుండి నిట్‌లో స్ప్రింగ్ స్ప్రీ-2025

మూడ్రోలు జరుగనున్న వేడుకలు

ప్రారంభించనున్న సినీ హాస్యానటుడు బ్రహ్మానందం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌లో ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవ స్ప్రింగ్ స్ప్రీ-2025 వేడుకలను ఫిబ్రవరి 28నుండి మార్చి 2వరకు మూడ్రోజుల పాటు ఘనంగా జరుగనున్నట్టు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుది తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1978లో ఆవిర్భవించిన స్ప్రింగ్ స్ప్రీ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఇది వినోదం, మేధోపరమైన స్ఫూర్తిని కలిగించే కార్యక్రమాలు, అద్భుతమైన ప్రోషోలు కలయికగా జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని అందిస్తుందన్నారు. స్ప్రింగ్ స్ప్రీ కళ, సాహిత్యం, నాటకం, నృత్యం, సంగీతం, క్విజ్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, ఫ్యాషన్ షోలు, రాక్ మ్యూజిక్ పోటీలు, మోడల్ యునైటెడ్ నేషన్స్, మినిట్ మేడ్



వంటి విభిన్న రంగాల్లో ఆసక్తికరమైన కార్యక్రమాలను ప్రదర్శిస్తుంది అన్నారు. విద్యార్థులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు గొప్పవేదికను అందించడంతో పాటు కొత్త కళా ప్రదర్శనలను ప్రోత్సహిస్తుంది తెలిపారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్లు కల్చరల్ సెక్రటరీ, అధ్యక్షులు ఉపాధ్యక్షులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేయూలో అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 5 రోజుల "అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం" లో భాగంగా కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన 27మంది యువతి యువకులు కాకతీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి కేయూలో నిర్వహిస్తున్న కోర్సు, వసతులు, విద్యార్థులకు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు, తెలంగాణా రాష్ట్రానికి అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా వచ్చిన యువతి యువకులు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి ని, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్ చింతల, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహిత డాక్టర్ అకులపల్లి మధు తదితరలు పాల్గొన్నారు.



ఎన్ఆర్ఐ వాషింగ్టన్ స్వచ్ఛంద సేవలు అభినందనీయం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే సందర్భంగా సైన్స్ ల్యాబ్ పరికరాలను అందిస్తున్నామనిఆ సంస్థ ఫౌండర్ వంశిరెడ్డి కంచరకుంట్ల, ప్రెసిడెంట్ సందీప్, ఎడాప్ట్ ఏ విలేజ్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, కార్పోరేట్ డైరెక్టర్ పవన్ తెలిపారు. గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధి సామాజిక బాధ్యతలలో భాగంగా తమ సంస్థ ద్వారా ఇలాంటికార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ మెటిరియల్‌ను సైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 28న ప్రభుత్వ పాఠశాల మర్కజికి వారి చేతుల మీదుగా పాఠశాలకు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంట విజయదేవి, పింగిలి రమాదేవి, ఎలిగేటి మధుకర్‌రెడ్డి, వేణుగోపాల్ పి కీర్తిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్, పట్టభద్రుల ఎన్నికలు ప్రశాతం

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డిఓ రమేశ్ రాథోడ్ కాజీపేట్ ఏసీపీ పి.తిరుమల్

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసింది. ఆర్డిఓ రమేశ్ రాథోడ్, కాజిపేట్ ఏసిపి పి.తిరుమల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం వేలేరు మండలం నుండి ఉపాధ్యాయులు 15మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. వీరందరూ ఓటుహక్కును వినియోగించుకున్నారు.100శాతం పోలింగ్ నమోదయింది. అలాగే కరీంనగర్ -మెదక్ నిజామాబాద్- అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం వేలేరు మండలంలో కన్నారం ఎర్రబెల్లి గ్రామాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఓటు హక్కును కలిగి ఉన్నారు. వీరంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కరీంనగర్-మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఎర్రబెల్లి గ్రామంలో 88మంది ఓటు హక్కు కలిగి ఉండగా 84మంది, కన్నారం గ్రామం నుండి 44మంది ఓటు హక్కును కలిగి ఉండగా 36మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 132 ఓట్లకు గాను 120 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.90.9శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రం వేలేరులోని జడ్.పి.హెచ్.ఎస్ వేలేరులో ఒక పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు, మొత్తం మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ రమేష్ రాథోడ్, కాజీపేట ఏసీపీ పి.తిరుమల్ సందర్శించారు.

కమలాపూర్ : కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా గురువారం జరిగాయి. కమలాపూర్ మండల కేంద్రంలో పట్టభద్రులు 2188 మంది ఓటర్లు ఉండగా అందులో 1607 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పట్టభద్రుల ఓటింగ్ శాతం



73.44 శాతం ఉన్నాయి. ఉపాధ్యాయ 80 ఓట్లు ఉండగా అందులో 78 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ హరికృష్ణ పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

భీమదేవరపల్లి : ఎమ్మెల్సీ ఓటు కోసం భారీ క్యూ లైన్ వసతులు కల్పించడంలో అధికారులు విఫలం నవతెలంగాణ భీమదేవరపల్లి మండల కేంద్రం భీమదేవరపల్లిలో గ్రాడ్యుయేషన్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు క్యూలైన్లో ఐదు గంటలు వేచి చూడాల్సి వచ్చింది.1364 మంది పట్టబద్దల ఓటర్లు ఉంటే ఒకటే పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం ఎదుట టెంటు సౌకర్యం కల్పించకపోవడంతో కొందరు ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. 1364 మంది పట్టభద్రులకు గాను 967 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 71శాతం పోలింగ్ నమోదు అయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం 53మంది మాత్రమే నమోదు చేసుకోగా 45మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85శాతం పోలింగ్ నమోదయింది.

నేడు కేయులో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో వరంగల్ మేడికవర్ హాస్పిటల్స్ సహకారంతో, ఫిబ్రవరి 28న ఉదయం 7నుండి సాయత్రం 5 గంటల వరకు విశ్వవిద్యాలయ సమ్మక్క ఉమెన్స్ హాస్టల్‌లో 'ఉచిత మెగా వైద్య శిబిరం' మహిళలకు కోసం నిర్వహిస్తునట్టు డైరెక్టర్ డాక్టర్ నిరంజన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిదిగా విచేసి శిబిరాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో విశిష్ట అతిదిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, గౌరవ అతిధులు గా కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి. రాజ్‌కుమార్ వ్యవహరిస్తారని, మహిళ విద్యార్థినులు ఉపయోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



శివస్వాములకు అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ దంపతులు గ్రామంలోని శివ స్వాములకు మహా శివరాత్రిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రం వేలేరులోని శ్రీరుద్ర రామేశ్వర దేవస్థానంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసారు. అనంతరం సద్దాంహుస్సేన్ మాట్లాడుతూ మహాశివుడి ఆశీస్సులతో గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తూలుతూగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శివస్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఓటమిని స్ఫూర్తిగా కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

- విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-పర్వతగిరి

క్రీడాకారులకు గెలుపు ఓటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని మరోసారి గెలుపు కోసం కేషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రతాప్ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలిబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జాటోత్ చేతన్‌నాయక్ జ్ఞాపకార్థం మొదటి బహుమతిగా రూ.10వేలు నగదుతో పాటు కప్‌ను అందజేశారు. రెండవ బహుమతిగా జఫర్గడ్ కు చెందిన జట్టుకు రూ.5000వేల నగదు,కప్‌ను ప్రతాప్ యూత్ సీనియర్ ప్లేయర్స్ అందించారు. మూడవ బహుమతిగా వంథిని టీమ్ జట్టుకు రూ.2000నగదుతో పాటు కప్ ను ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఎర్రం సిద్ధార్థ్‌కు రూ.లు 500 నగదును కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూసం రాంచందర్ అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర సుధాకర్,వంగ సాయికష్ణ, కొమ్ము రమేష్,జంగా సారంగపాణి, మురళి, శ్రీశైలం, రాజు, శ్రీకాంత్, భాస్కర్, మల్లేశ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వర ఆలయానికి రూ.6.94లక్షల ఆదాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీకాశివిశ్వేశ్వర ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా (హుండీలు మినహా) రూ. 6లక్షల94వేల ఆదాయం వచ్చింది. గురువారం ఆలయ అభివద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోనే జగదీశ్వర్ ఆదాయ వివరాలను వెల్లడించారు. ఈనెల 24న శివ కళ్యాణం ద్వారా రూ. 3,89,367, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.39,500, అర్చనల ద్వారా రూ.38,950, అభిషేకాల ద్వారా రూ.1.25.700, గండ దీపం ద్వారా రూ.10వేలు, విరాళాల ద్వారా రూ.90,810, మొత్తం రూ. 6,94,327 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. మార్చి 4న మొత్తం హుండీలను లెక్కించి వచ్చిన డబ్బులను జమ చేసిన అనంతరం మొత్తం ఖర్చులను తెలుపబడుతుందన్నారు. నేటి నుండి శివలింగానికి అభిషేకాలు జరుగుతున్నాయని, మహాశివరాత్రి ఉత్సవాలను పూజారులు ఆలయ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించినట్లు జగదీశ్వర్ తెలిపారు.

పారిశుధ్య కార్మికుడికి గ్రామస్తుల దహన సంస్కారం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రామోజీ కుమ్మరిగూడెం తండాలో పారిశుధ్య కార్మికులు లకవత్ రాములు గత నెల రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆ కుటుంబానికి తోడు ఎవరు లేకపోవడంతో రాములుకు గ్రామస్తులు చందాలు వేసుకుని దహన సంస్కారాలు నిర్వహించారు. గ్రామానికి సేవలు అందించిన జిపి కార్మికునికి గ్రామస్తులు, మాజీ సర్పంచ్, జిపి సిబ్బంది కలిసి చందాలు పోగుచేసి దహన సంస్కారం చేశారు.

నేడు అంబేద్కర్ సంఘం మండల స్థాయి సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో నేడు (శుక్రవారం) తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలు గ్రామంలోని అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జిల్లా స్థాయి నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృత్యువాత



నవతెలంగాణ-చిట్యాల

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై పాడి గేదె మృత్యువాత పడిన ఘటన చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో గురువారం జరిగింది. బాధితురాలు తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం... చల్లగరిగ గ్రామంలోని ఇంచర్ల లక్ష్మికి చెందిన పాడి గేదె మేత కోసం గ్రామ శివారులోని సామల శ్రీహరి చేను వైపు వెళుతున్న క్రమంలో అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరుకు తాకింది. ప్రమాదవశాత్తు ఎర్త్ వైర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో పాడి గేదె అక్కడికక్కడే మృత్యువాత పడింది. గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని, సంబంధిత అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంది.

రామప్పలో హెచ్ఐవి పట్ల అవగాహన



నవతెలంగాణ- ములుగు

రామప్ప దేవాలయం ఆవరణలో గురువారం మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని వచ్చిన భక్తులకు వైఆర్జి లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల కరపత్రాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ గోపాల్ రావు, పిఓ చంద్రకాంత్, సీపీఎం జ్యోతి, సారయ్య, వైఆర్జి కేర్ డీఆర్పి ముస్తక్, లింక్ వర్కర్స్ టి కిషన్, రాము, మారి స్వచ్ఛంధ సంస్థ ఓఆర్‌డబ్ల్యూ జ్యోతి, నరేష్ పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

- 3 రోజుల్లో సుమారు

2:30లక్షలమంది సందర్శకుల సందర్శన



నవతెలంగాణ-కాళేశ్వరం

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని త్రిలింగ క్షేత్రాలలో నొకటిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన ఉత్సవాలు గురువారం సాయంత్రంతో ముగిశాయి, కాగా, మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో మూడు రాష్ట్రాల నుంచి సుమారు 2.30 లక్షల మంది వరకు సందర్శకులు హాజరై కాళేశ్వర ముక్తీశ్వరా స్వామిని,శుభనంద అమ్మవారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా, బుధ వారం అర్ధరాత్రి 12గంటల సమయంలో ఆలయంలో లింగోద్భవ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గురువారం ఉదయం 5 గంటలకు శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, మధ్యాహ్నం ఒంటి గంటకు హెూమం నిర్వహించారు. సాయంత్రం 5.30గంటలకు ఆది ముక్తీశ్వరుడి కల్యాణం వేడుకను ఆలయ అర్చకులు కృష్ణమూర్తిశర్మ, నగేశ్‌శర్మ కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఈవో మహేష్, మాజీ ధర్మకర్తలు అశోక్, రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మెంగాని మాధవి, తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం నాకబలి, పదళింపు సేవలతో శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆశేష భక్తజనం గురువారం ఉదయం కాళేశ్వరం నుంచి తిరుగు పయనమయ్యారు. చివరి రోజు కూడా వేలాది సంఖ్యలో సందర్శకులు తరలివచ్చి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 93 శాతం, కరీంనగర్- నిజామాబాద్- మెదక్-ఆదిలాబాద్ ఉపాధ్యాయల పోలింగ్ 92శాతం, పట్టభద్రుల శాతం 76 శాతం జరిగి నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలి పారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారం భమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు జరిగినట్లు ఆయన తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల్లో 329 మంది ఓట రులు ఉన్నారని, 308 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 93శాతం జరిగినట్లు తెలిపారు. నిజామాబాద్-మెదక్-ఆదిలాబాదు-కరీంనగర్ పట్టభద్రులు 2483 మందికి గాను1903 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 76శాతం నమోదైనట్లు తెలిపారు. అలాగే నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 83 మంది ఓటర్లు ఉండగా 77 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 92 శాతం నమోదైనట్లు తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరగడం పట్ల జిల్లా ఎన్నికల అధికారి హర్షం వ్యక్తం చేశారు. పోలింగ్ నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులను అభినందించారు. పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య వరంగల్, కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు పోలింగ్. సామగ్రి పంపనున్నట్లు ఆయన వివరించారు.

ములుగు జిల్లాలో 92.83 శాతం పోలింగ్

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్





నవతెలంగాణ -ములుగు

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ నిర్వహించగా ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు కలిగిన ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 583మంది ఓటు హక్కు వినియోగించుకోగా 92.83 శాతం ఓటింగ్ నమోదయింది. ఎన్నికలు పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 9మండల కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంత్రం 4గంటలకు ముగిసింది. ఎన్నికల పరిస్థితులను కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పరిశీలించారు. జిల్లాలోని 9 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ సరళిని వీక్షించచారు. జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను పరిశీలించారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. ఎన్నికల సరళిని కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్లగొండ జిల్లా కేంద్రానికి తరలించారు. ములుగు మండలంలో 193 ఓట్ల గాను 180మంది, వెంకటాపూర్‌లో 40 మంది ఓటర్లకు గాను 35మంది, గోవిందరావుపేట మండలంలో 108 ఓట్లకి గాను 102, తాడ్వాయి మండ లంలో 65ఓట్లకు గాను 58ఓట్లు పోలయ్యాయి. ఏటూర్ నాగారం మండలంలో 46 ఓట్ల గాను44, కన్నాయిగూడెం మండలంలో 19 ఓట్లగాను 18, మంగపేట మండలంలో 95 ఓట్లకు గాను 88, వాజేడు మండలంలో 33 ఓట్ల గాను 31 ఓట్లు, వెంకటాపురం మండలంలో 29 ఓట్ల గాను 27 ఓట్లు నమోదయ అని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



నవతెలంగాణ- గోవిందరావుపేట

ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 108 మంది ఓటర్లకు గాను 102 మంది ఉపాధ్యాయులు ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. 96.27 శాతం ఓటింగ్ జరిగినట్లు జోనల్ ఆఫీసర్ సృజన్ కుమార్ తెలిపారు. 64 మంది పురుషులు, 38మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో ములుగు జిల్లా ఆర్డిఓ ఎన్ వెంకటేష్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ తీరును పరిశీలించారు. అనంతరం డిఎస్పీ రవీందర్ కూడా శాంతిభద్రతల ద ష్ట్యా 70వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏజెన్సీలు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా జరగడంతో పోలీసులు, అదనపు అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.



మల్లన్న గుట్ట ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మల్లన్న గుట్ట ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, సందర్శకులకు సకల సౌకర్యాలు కల్పించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం మండలంలోని నాచారం గ్రామపంచాయతీ పరిధిలో మల్లయ్యపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని మహాశివరాత్రి సందర్భంగా ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలయ్యపల్లికి చెందిన మలయ్య ఇక్కడ దేవుడు ఉన్నాడని గ్రహించి సమాజానికి చూపించారని, ఆనాటి నుంచి ఈనాటి వరకు మల్లికార్జున స్వామిని ఆరాధిస్తున్నామని తెలిపారు. గతంలో అనేక మంది దాతల సహకారంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. నీళ్లు,తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఇంకా ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సందర్శకుల సేద తీరేలా షెడ్ల నిర్మాణంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. సందర్శకులకు సౌకర్యాలు కల్పించే అవకాశం తనకు వస్తే వదులుకోకుండా చేస్తానని హమీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు జక్కు రాకేష్, మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు కాసాని శ్రీషేలం యాదవ్,మంథని మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు యాదగిరి రావు, కుమ్మరి సది, సుధాకర్, ఆలయ కమిటీ నిర్వాహకుడు చేవూరి రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నిర్మించిన చెక్‌డ్యామ్ ధ్వంసం

కఠిన చర్యలు తీసుకుంటాం

ఇరిగేషన్ అధికారులు



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని నవాబుపేట శివారులో గత బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన చెక్ డ్యామ్ గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కాగా చెక్ డ్యామును గురువారం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ ఈఈ బసవ ప్రసాద్, డీఈ ఆమ్రపాల్, ఏఈ భాస్కర్ రాజేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఈ చుట్టుపక్కల ఐదు గ్రామాల రెండు మండలాల ప్రజలకు పంట పొలాలు అవసరానికి నిర్మించినట్టు చెప్పారు. దీంతో ఈ ప్రాంతంలో సుమారు 2000 ఎకరాల పంట పొలాలకు నీరందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భూగర్భ జలాలు పెరిగి స్థానికులకు నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు నిర్మించారని అన్నారు. కాగా చెక్ డ్యామ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. తక్షణ మరమ్మత్తు కోసం ఇసుక బ్యాగులను వేసి నీటిని కిందికి వెళ్లకుండా చేస్తామని చెప్పారు. ప్రవాహం తగ్గిన తర్వాత మళ్ళీ పునర్నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపడుతామని చెప్పారు. కొంతమంది కింది వైపు నీరు వెళ్లడం లేదని, పంటలకు నీరు సరిపోవటం లేదని చెక్‌డ్యామ్ ధ్వంసానికి పాల్పడినట్టు తెలుస్తుందని చెప్పారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తనతో ధ్వంసమైన డ్యామ్‌ను పరిశీలించాలని మాట్లాడినట్లు చెప్పారు. ఇరిగేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పనే.. : బీఆర్ఎస్



నవతెలంగాణ-చిట్యాల

చెక్ డ్యామ్‌ను బాంబులతో ధ్వంసం చేసి నీటిని కిందికి వదిలేసింది కాంగ్రెస్ నాయకుల పనే నని బీఆర్ఎస్ మండల నాయకులు ఆరోపించారు. గురువారం రైతులతో కలిసి ధ్వంసమైన చెక్ డ్యామ్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిట్యాల, మొగుళ్ళ పెల్లి, నవాబుపేట, బద్దంపల్లి, పోతుగల్లు గ్రామాల మధ్య ప్రవహించే చలి వాగు మధ్యలో సుమారు రూ.10 కోట్లు మంజూరు చేసి చెక్‌డ్యామ్ నిర్మించినట్టు చెప్పారు. దీనిని జీర్ణించుకోలేని కొందరు కాంగ్రెస్ నాయకులు బాంబులతో ధ్వంసం చేశారని ఆరోపించారు. కింది ప్రాంతాలకు నీరు అందించడం చేతకాక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడినట్టు చెప్పారు. కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు దగ్గర ఉండి ధ్వంసం చేయించడం దుర్మార్గం అన్నారు. వెంటనే ఇరిగేషన్, పోలిస్ అధికారులు స్పందించి దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహిస్తూ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ చిట్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టా సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మండల యువజన అధ్యక్షుడు తౌటం నవీన్, సీనియర్ నాయకులు పండ్రాల వీరస్వామి, ఆరేపల్లి సమ్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జి కూస ప్రశాంత్ రెడ్డి, ఆలేటి సురేందర్ రెడ్డి, నరిగె అశోక్, మర్రి నరేష్,నవాబుపేట్ గ్రామ అధ్యక్షుడు సాధా రాజు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్



నవతెలంగాణ- ములుగు

వివిధ రకాల చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం మల్లంపల్లి గ్రామంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, కాలేజ్(బాయ్స్)లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం,విద్యాహక్కు చట్టం ,బాల్య వివాహ నిరోధక చట్టాలు, బాలకర్మికుల చట్టాలు, ఆస్థిహక్కు చట్టం, పోక్సో చట్టం గురించి, ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ప్రధానోపాధ్యాయులు జి అంకయ్య, జె రమేష్, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సీపీఐ(ఎం) సాయం



నవతెలంగాణ- గోవిందరావుపేట

మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన మడే జగ్గారావు ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం పార్టీ జిల్లా కార్యదర్శి టీరెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మృతుల కుటుంబాన్ని పరామ ర్శించి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ జగ్గారావు మృతి బాధాకరమని అన్నారు. మృతుని తండ్రి బడే నరసయ్యను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, శాఖా కార్యదర్శి మంచోజు బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్ళలో శివరాత్రి మహా జాగరణ

ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శివరాత్రి జాగరణ మహెూత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఆలయం ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం లో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హెూమ్ నిర్వాహ కులు, ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి దంపతులు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అంతరం ఆలయ ప్రాం గణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకు న్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహెూత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల సిఐ మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





నకిలీ మొక్కజొన్న విత్తనాలతో

నష్టపోయాం...

- విచారణ చేపట్టి న్యాయం చేయాలి : బాధిత రైతులు

నవతెలంగాణ -తాడ్వాయి

బౌల జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీల ఒప్పంద వ్యవసాయం పేరుతో రైతులను దగా చేస్తున్నారని, నకిలీ విత్తనాలు సప్లై చేసి రైతులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు చల్ల సీతారాములు, కోడి సతీష్, పూనెం ముత్తయ్య, సాజిద్ ఖాన్, రామిళ్ళ చిన్న లాలయ్య, మర్రి నరేష్, రామగాని మణికంఠ తదితరులు కోరారు. గురువారం మండలంలోని కాటాపూర్, నర్సాపూర్‌కు చెందిన రైతులు మొక్కజొన్న చేను వద్ద గింజలు వేయని మొక్కజొన్న చేను వద్ద నిరసన వ్యక్తం చేసి వారు మాట్లాడుతూ సింజెంటా హైటెక్ లాంటి విత్తన కంపెనీలను అడ్డుపెట్టుకొని తమను లక్షల రూపాయల మేరకు మోసం చేశారని ఆరోపించారు. బాండ్ వ్యవసా యమని మోసం చేసినట్టు తెలిపారు. ఎకరానికి ఐదు టన్నుల మొక్కజొన్న పంట దిగుబడి వస్తుందని నమ్మబలికారని, ఇప్పుడు మూడు ఎకరాల మొక్కజొన్న పంట ఐదు టన్నులు దిగుబడి మాత్రమే వచ్చిందని ఆవేదన చెందారు. సుమారు 80 ఎకరాలలో మొక్కజొన్న రైతులు సాగు చేసి నష్టపోయారని ఆవేదన చెందారు. ఒకవేళ నష్టం వస్తే ఒక్కో ఎకరానికి రూ.60వేల నుండి రూ.70 వేల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదన్నారు. అధికారులు, పాలకులు, స్థానిక మంత్రి స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

ఘనంగా బియ్యాలా జనార్ధన్‌రావు వర్ధంతి



నవతెలంగాణ - ములుగు

ఆదివాసీల ఆత్మబంధువు ప్రొఫెసర్ డాక్టర్ బియ్యల జనార్ధన్ రావు వర్ధంతిని గురువారం ములుగు కేంద్రం లో ఆదివాసి ఉద్యోగులు, తుడుం దెబ్బ, పీసా కమిటీ, ఆదివాసి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనార్ధన్‌రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాకతీ య విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేస్తూనే ఆదివాసి గిరిజన భూముల పరాయికరణ అనే అంశం పై 1995లో డాక్టరేట్ అందుకున్నారు. 1/70 చట్టాన్ని అమలు చేయాలని పోరాడారని, తెలంగాణా నీళ్ళు, నిధులు, నియామకాలు , వనరులపై ఆనాడే ప్రశ్నించిన గొప్ప మేధావి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి తెలంగాణా ఉద్యమంలో పాల్గొని తెలంగాణా ప్రజలు, తెలంగాణా ఉద్యమం లో పాల్గొనాలని చెప్పిన గొప్ప విద్యావేత్త బీయాల జనార్ధన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మంకిడి రవి, వజ్జ రాజు, ఈక కుమార్, లక్కీ,అన్నవరం రవికాంత్, పతిరి శ్రీధర్, మంకిడి పూర్ణ, రమీజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

28 వరకు రామప్పలో ఉచిత వైద్య శిబిరం

వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్

నవతెలంగాణ -ములుగు

మహాశివరాత్రి సందర్భంగా రామప్పలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం శిబిరం ఈనెల 26 నుండి 28 వరకు నాలుగు రోజులు మహాశివరాత్రికి వచ్చే భక్తుల కొరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ గురువారం తెలిపారు. ఈ శిబిరం 24 గంటలు నిర్వహించే విధంగా, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ఉదయం, సాయంత్రం పనిచేసేటట్లు, షిఫ్టు ఏర్పాటుచేసి రామప్ప కు వచ్చే భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 785మందికి వైద్య సేవలు అందిం చామని తెలిపారు. ఈరోజు కళ్ళు తిరిగి పడిపోయిన భక్తురాలికి వైద్య సేవలు అందించామని అన్నారు. ఎండ ఎక్కువగా ఉంటున్నందున భక్తులు మంచినీరును, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చందన, హెల్త్ సూపర్వైజర్ పుష్ప కుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నారులకు పైడాకుల అశోక్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ- గోవిందరావుపేట

సామ వారి నూతన వస్త్రాలంకరణ వేడుక, మొదటి జన్మదినోత్సవ మహెూత్సవానికి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గురువారం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదుట ఉన్న పిఎస్ఆర్. గార్డెన్స్‌లో సామ అశోక్ - స్వాతి కుమార్తెలు రితన్య రెడ్డి నూతన వస్త్రాలంకరణ, ఆధ్య రెడ్డి మొదటి జన్మదినోత్సవ మహెూత్సవానికి పైడాకుల అశోక్ నాయకులు, కార్యకర్తలతో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జక్కు రణదీప్ గౌడ్, గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి సమ్మి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-రేగొండ

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. బాగిర్తిపేట గ్రామానికి చెందిన సుంకరి రవి(59) ఇంటిలో తాగునీరు కోసం బుధవారం ఇంటి పక్కన ఉన్న బావిలో నీళ్ల కోసం వెళ్లి వెళ్లి ప్రమాదవశాత్త కాళు జారీ బావిలో పడి మృతిచెందాడు. ఉదయం నుండి ఇంటి వద్ద కనిపించకపోవడంతో చుట్టుపక్కల, బంధువులను అడిగినా ఆచూకి తెలియలేదు. తన ఇంటి పక్కన ఉన్న బావిలో పడి నీట మునిగి మృతి చెందినట్లు గమనించిన స్థానికులు పోలీసుల సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఎస్సై ఎన్ సందీప్ కుమార్ తన సిబ్బందితో చేరుకొని చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

నవతెలంగాణ 4
జనగామ
శుక్రవారం ఫిబ్రవరి 28, 2025 www.navatelangana.com

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం పరామర్శ..

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామానికి చెందిన మారేపల్లి మధుకర్, మండల కేంద్రానికి చెందిన ఇల్లందుల ముత్తెమ్మ తీగారం గ్రామానికి చెందిన తౌటి శంకరయ్య లు ఇటీవల మరణించగా వారి చిత్ర పటాలకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



మురళీ మృతి పార్టీకి తీరని లోటు

- కార్యకర్త కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ..

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని లక్ష్మక్క పెల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త జంపాల మురళి అనారోగ్యానికి గురై మృతి చెందగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భౌతిక గాయంపై పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ జేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మురళి మరణం పార్టీకి తీరని లోటని ఆయన కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, గ్రామ మాజీ సర్పంచ్ ముస్కూరి సంపత్‌రావు, శోభారాణిలతో పాటు జిల్లా, మండల నాయకులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నీటి సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

- సరఫరాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో నీటి వినియోగంపై కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్షించారు. రిజర్వాయర్ల లోని నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఈసమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ సుధీర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఈఈ వినయ్‌బాబు, జనగాం ఈఈ లు ప్రవీణ్, మంగీలాల్, హనుమకొండ ఈఈ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

అల్లోపతి ఔషధ కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు

- డ్రగ్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



డాక్టర్ రాజ్య లక్ష్మి, సహాయ సంచాలకులు, ఔషధ నియంత్రణ పరిపాలన, వరంగల్ పర్యవేక్షణలో జనగామ ఔషధ తనిఖీ అధికారి ఏలె బాలకృష్ణ పలు ఔషధ దుకాణాలలో గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో స్థానిక స్వర్ణ కళామందిర్ రోడ్డులోని పాండు ఔషధ ఏజెన్సీస్ లో అభ్యంతరకర ప్రకటనలు ముద్రించిన ఇండోర్‌కు చెందన ఎమ్మోన్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన ఐ కేర్ కంటి కాప్సల్స్ 200 ఎంజీని డ్రగ్స్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ 1954 3(డి) సీరియల్ నెం.11 ను ఉల్లాంఘించినందుకుగాను సీజ్ చేసి సదరు కంపెనీపై క్రిమినల్ కేసు రిజిష్టర్ చేసి జనగామ కోర్టుకు సమర్పించారు. సదరు అల్లోపతి మందు కంటి రోగాలకు వాడాలని సూచన ఉండటం, సొంత వైద్యంను ప్రోత్సహించే విధంగా ఉండటం, ప్రజల ఆరోగ్యానికి హానికరం కావున చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని బాలకృష్ణ తెలిపారు.

బాధిత కుటుంబాలకు సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని కోణాచలం గ్రామంలోని ప్రమాద వశాత్తు మంటలు అంటుకొని ఇల్లు పూర్తిగా దగ్ధమైన జోగు బాబు, అనిల్ కుటుంబాలను గురువారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండెబోయిన రాజులు సందర్శించి కుటుంబాలను ఓదార్చారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఇల్లు దగ్ధం కావడంతో రెండు కుటుంబాలు నిరాశ్రయులైనారన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం..

- బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కడియం పరామర్శ
- ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలం కోనాయిచలం గ్రామంలో ఒకే కుటు ంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు జోగు బాబు, రాజుల ఇల్లు విద్యుదాఘాతంతో పూర్తిగా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ఇంటికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వెంటనే బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే స్థానిక అధికారులకు మొదటి విడతలోనే ఇల్లు మంజూరు చేసి వారు ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జోగు బాబు, రాజు కుటుంబాలకు 1క్వింటా బియ్యంతో పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-జఫర్‌గడ్

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గాదె నాగయ్య పొలం వద్ద ఎద్దు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృతి చెందినట్లు తెలిపాడు. రూ.50 వేల నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రైతు వేడు కున్నాడు.

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- 94.31 శాతంగా పోలింగ్ నమోదు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ





వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లాలో సజావుగా ప్రశాంతంగా ముగిసింది. 94.31 శాతం పోలింగ్ అయింది. ఈసందర్భంగా జిల్లాలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ కేంద్రం నెంబర్ 5- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జనగామలో 94.13 శాతం, పోలింగ్ కేంద్రం నెంబర్ 6- జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో 89.29 శాతం, పోలింగ్ కేంద్రం నెంబర్ 7- జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో 98.08 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 8 - జెడ్పీపీఎస్-ఎస్, కొడకండ్లలో 96.88 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 9- జెడ్పీపీఎస్ఎస్, తరిగొప్పులలో 100 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 10-జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జఫర్‌గడ్ లో 100 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 11-జెడ్పీపీఎస్ఎస్, బచ్చన్నపేటలో 87.14 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 12-జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘన్‌పూర్(స్టేషన్)లో 98.51 శాతం, పోలింగ్ కేంద్రం నెంబర్ 13-జెడ్పీపీఎస్ఎస్, ఈస్ట్ నర్మెట్టలో 96.77 శాతం, పోలింగ్ కేంద్రం నెంబర్ 14-జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో 97.87 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 15-జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురంలో 93.62 శాతం, పోలింగ్ కేంద్రం నెంబర్ 16- జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్‌లో 93.75 శాతంగా పోలింగ్ నమోదయినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వానా భాష షేక్ ఈసందర్భంగా తెలిపారు. ఈ మేరకు జిల్లాలో మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు 1,002 కు గాను 945 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. అలాగే పురుష ఓటర్లు 614 కు గాను 584 మంది, మహిళా ఓటర్లు 388కి గాను 361 మంది తమ ఓటును సద్వినియోగించుకున్నారన్నారు. అదే విధంగా జిల్లాలోని 12 మండలాల్లోని 12 పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన నాలుగు రూట్‌ల నుండి పోలైన ఓట్ల పోలింగ్ బాక్స్‌లతో సిబ్బంది నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి తరలి వెళ్లారు.అంతకుముందు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వానాభాషా సేక్ సందర్శించి పరిశీలించారు.

పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి



- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అన్నారు. జనగామ మున్సిపల్ పరిధిలో పన్ను చెల్లింపు అధిక శాతం ఉండటంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని బట్టల షాపు, శ్రీలక్ష్మి సెల్ ఫోన్ షాపుల వద్ద మున్సిపల్ సిబ్బంది చేస్తున్న ఆస్తి పన్ను వసూలు విధానాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో సదరు బట్టల షాపు యజమాని చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని కలెక్టర్ చేతుల మీదుగా కమిషనర్‌కి అందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పన్ను వసూళ్లు వేగవంతంగా జరుగుతుందని, గ్రామ పంచాయతీ స్థాయిలో 95 శాతం పన్ను వసూళ్లు పూర్తి అయ్యిందని, మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 44 శాతం పన్నువసూళ్లు అయ్యాయయన్నారు. ఇందు కోసం మున్సిపల్ పరిధిలో 30 యాక్షన్ టీమ్, స్పెషల్ టీం లను ఏర్పాటు చేశామన్నారు. మార్చ్ 31 వరకు వంద శాతం పన్ను వసూళ్లు జరిగేలా మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. పన్ను చెల్లించడం కేవలం చట్ట పరమైన బాధ్యత మాత్రమే కాదని, పట్టణాభివృద్ధికి పన్ను చెల్లింపులు ఎంతో కీలకమన్నారు. అభివృద్ధికి నిధులు సమకూరాలంటే పౌరులు సకాలంలో పన్నులు చెల్లించాలని, దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు.బకాయిదారులు కూడా సకాలంలో పన్నులు చెల్లించి బకాయిలను క్లియర్ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

శోభాయానంగా రథోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం రథోత్సవం, బండ్లు తిరుగుట కార్యక్రమంలో భాగంగా రథోత్సవ కార్యక్రమం శోభాయానంగా జరిగింది. రథోత్సవ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి రవీంద్ర శర్మ దంపతులు, వర్ధన్నపేట, ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు లు ప్రారంభించారు. ఆటపాటలతో, కోలాట బృందాలతో డప్పు వాయిద్యాలతో రథోత్సవ యాత్ర కొనసాగింది. రథాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. పాలకుర్తి పురవీధుల ద్వారా సాగిన రథోత్సవానికి మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. రథోత్సవం సందర్భంగా విద్యుత్ తీగలతో అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. రథోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భక్తులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు, బొలోరాలతో ఆంజనేయ స్వామి ఆలయం, శంకరుని విగ్రహం చుట్టూ తిప్పుతూ మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందిని, ఎన్‌సీసీ వాలంటీర్లను ఆలయ అధికారులు సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వామివారి కళ్యాణం సమన్వయంతో విజయవంతం చేయడం, స్వామి వారిని దర్శించుకునేందుకు పోలీసులు చేసిన కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, విద్యుత్ శాఖ ఏఈ ఆవిరినేని రణధీర్, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్, మతగజం నాగరాజు, చిదురాల ఎల్లయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యంపై గ్రామీణ ప్రజలకు భరోసా

- ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం
- జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రభుత్వ వైద్యం పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు భరోసా కలిగిందని జిల్లా వైద్యాధికారి కె.మల్లికార్జున్ తెలిపారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే రోజు మూడు ప్రసవాలు చేయడంతో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్యులను అభినందించారు. ఈసందర్భంగా కె.మల్లికార్జున్ మాట్లాడుతూ వైద్యాధికారి సిద్దార్థ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకేరోజు మూడు ప్రసవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలింతలతోపాటు శిశువులు క్షేమంగా ఉన్నారని తెలిపారు. ముగ్గురికి ఒకే రజు ప్రసవాలు నిర్వహించడం రెండవసారి అని తెలిపారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రైవేటుకు ధీటుగా మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు వైద్యులు అందు బాటులో ఉంటారని, భోజన సౌకర్యంతో పాటు వాహన సౌకర్యం ఉంటుం దని తెలిపారు. మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని మల్లికార్జున్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. జాతర సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం పట్ల వైద్యులను, వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్, వైద్యాధికారులు ఉష, ప్రభాకర్, వైద్య సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, లిల్లీ దేబోరా, ఇందిరా, అంజలి, స్రవంతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 96.88 శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ-కొడకండ్ల

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎన్నికల్లో కొడకండ్ల మండలంలో 32 ఉపాధ్యాయులకు గాను 31 మంది ఉపాధ్యాయ పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని స్థానిక తహసీల్దార్ కె.చంద్రమోహన్ తెలిపారు. దీంతో మండలంలో 96.88 శాతం ఓటు హక్కు నమోదు అయిందన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు స్థానిక ఎస్సై చింత రాజు పోలింగ్ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దాతల సహకారంతో.. మహా అన్నదానం..

నవతెలంగాణ-పాలకుర్తి

దాతల సహకారంతో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ అన్నారు. అమావాస్యను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల ఆల్ ఇన్ వన్ సూపర్ మార్కెట్ ఎదురుగా పాలకుర్తి ఆలయ మాజీ డైరెక్టర్ బోనగిరి విద్యాసాగర్ సహకారంతో బోనగిరి విజయలక్ష్మి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. పాలకుర్తిలో దాతల సహకారంతో ఆర్యవైశ్యులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమ స్ఫూర్తితో జిల్లాలో ఆర్యవైశ్యులందరూ మండలాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుండాలని, సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాకే మంచి గుర్తింపును తీసుకువచ్చే విధంగా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బోనగిరి రంగయ్య, జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్ల సోమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు చీదర జగదీష్, జిల్లా కార్యదర్శులు నంగునూరు రవీందర్, బోనగిరి కృష్ణమూర్తి, తమ్మి కృష్ణమూర్తి, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు, తమ్మి రాంబాబు, మారం రవికుమార్, రాపాక సోమశేఖర్, పబ్బ సంతోష్, రాపాక రమేష్, రాపాక ఉదయ్, బోనగిరి భాస్కర్, గట్టు రవి, తమ్మి శ్రీనివాస్, బజ్జూరి రమణ, అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.





జిల్లాలో ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో (94.31) శాతంగా పోలింగ్ నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా జిల్లాలోని 12 మండలాల్లోని 12 పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన నాలుగు రూట్‌ల నుండి పోలైన ఓట్ల పోలింగ్ బాక్స్ లతో సిబ్బంది నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి తరలి వెళ్లారని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. మండల పరిధిలో మొత్తం 47 ఓట్లకుగాను, 44 ఓట్లు పోలింగ్ కాగా 93.6 శాతం నమోదయిందని తహసీల్దార్ రవీందర్ తెలిపారు. పోలైన ఓట్లలో పురుషులు 29, మహిళలు 15 పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ



నవతెలంగాణ-పాలకుర్తి

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ నియోజక వర్గం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో గల ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డిలు సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. పాలకుర్తి మండలంలో మొత్తం 84 ఉపాధ్యాయుల ఓట్లు ఉండగా 75 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 9 మంది ఓటు హక్కు వినియోగించుకోలేదని తెలిపారు. 89.29 శాతం ఓటింగ్ నమోదయిందన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం.లింగారెడ్డి, ఆర్ఐ రాకేష్, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐలయ్యకు సీఐటీయూ నివాళులు..

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని సీఐటీయూ అనుబంధ హమాలీ కార్మికుడు కొమ్మనబోయిన ఐలయ్య అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, సీఐటీయూ సీనియర్ నాయకులు చాగంటి కిషన్‌లు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు అల్లపు రాములు, మార్కసూరయ్య, బొల్లు కృష్ణ, కొంత సోమయ్య, పెంతల బుచ్చయ్య చిన్నాల కొమురయ్య, రాములు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

జిల్లా పరిధిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్



పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి, టౌన్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్‌లు ఉన్నారు.

గుండం శివాలయంలో మంత్రి సీతక్క పూజలు

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని గుండంపల్లి గ్రామ శివారులో కాకతీయుల కాలంలో నిర్మించిన అతి పురాతన ప్రాచీన శ్రీరాజరాజేశ్వర రామక్క దేవాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుండి ఆలయానికి వచ్చే భక్తుల కోసం రేకుల షెడ్, స్నాన ఘట్టాలు, గుండం చెరువు కట్ట మరమ్మత్తులు, ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు రూ.25 లక్షలు మంజూరీ చేశామన్నారు. గుండం దేవాలయాన్ని మరో రామప్ప దేవాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుండం నుండి కొత్తగూడ వరకు డబుల్ రోడ్డు అతి త్వరలో. మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర, రాష్ట్ర జిల్లా మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదు

- పార్టీ మార్పు వార్తలు అవాస్తవం
- పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్

నవతెలంగాణ-తొర్రూర్



పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాలు అవాస్తవమని, కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని డీసీసీబీ డైరెక్టర్, తొర్రూర్ పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్‌రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మా కుటుంబంలో శుభకార్యాలు, సొంత పనులు ఉండడంవల్ల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలను కొన్ని రోజులు కలవకపోవడంతో కొంతమంది తమపై దుష్ప్రచారాలు చేశారన్నారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. మాజీ మంత్రి దయాకర్ రావు ఓ వివాహ వేడుకలో కలిసి మాట్లాడితే పార్టీ మారుతున్నట్లు ప్రచారాలు చేశారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 6 ఎంపీపీ, 6 జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలను గెలిపించుకుంటామన్నారు. ఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, ఎర్రబెల్లి రాఘవరావు, చాపల బాపురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి, నాయకులు గంజి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ క్లబ్‌కు అవార్డుల ప్రధానం..

నవతెలంగాణ-తొర్రూరు



లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ క్లబ్ వారు సేవా కార్యక్రమాల్లో రీజియన్ మీట్‌లో అత్యధిక అవార్డులు సాధించారు. గురువారం జిల్లా కేంద్రం మహబూబాబాద్ ఆర్తీ గార్డెన్స్ లో నిర్వహించిన రామ సహాయం రీజియన్ మీట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్‌కి అవార్డుల పంట పండింది .మొత్తం తొమ్మిది క్లబ్బులు ఈరీజియన్ మీట్‌లో పాల్గొనగా అత్యధికంగా పదిహేడు అవార్డులు పొంది ముందు వరుసలో నిలిచినట్లు టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ తెలిపారు. ఈసందర్భంగా రీజియన్ మీట్‌లో నిర్వహించిన బ్యానర్ ప్రజెంటేషన్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అందరిని ఆలోచింపజేసే విధంగా ప్రయాగరాజ్, శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ వారు ఇచ్చిన బ్యానర్ ప్రజెంటేషన్, గత ఏడు నెలలుగా టీచర్స్ క్లబ్ నిర్వహించినటువంటి వివిధ రకాల సేవా కార్యక్రమాల ద్వారా ఉత్తమ క్లబ్ అవార్డు, నిర్విఘ్నంగా, నిర్విరామంగా 40 రోజులపాటు డయాబెటిక్ క్యాంపులు నిర్వహించినందుకు గాను అవేర్‌నెస్ టూ డయాబెటిక్ అవార్డు అందుకున్నారు. రీజియన్‌లోనే అత్యధిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవలు అందించి ఉత్తమ క్లబ్ గా గుర్తింపు పొందిందన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ-పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు అమ్మాలి

- వ్యవసాయాధికారి స్వామి నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర:



ఈ-పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు అమ్మాలని మండల వ్యవసా యాధికారి గుగులోతు స్వామినాయక్ అన్నారు. గురువారం మండలంలోని అవుతాపురం, పోచంపల్లి, పెద్దవంగర గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్, ధరల పట్టికలను పరిశీలించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించాలని, విక్రయాలన్నింటికి విధిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. సరైన బిల్లులు ఇవ్వని, అమ్మకాల రికార్డులు నిర్వహించని దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుత సీజన్ లో రైతులకు సరిపడా యూరియా మండలంలో అందుబాటులో ఉందన్నారు. పంటల సాగులో రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులు విక్రయించవద్దని, ఎక్స్‌పైరీ డేట్‌ను పరిశీలించిన తరువాతే రైతులకు అమ్మాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని స్పష్టం చేశారు.

మహేష్ కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మట్టిపల్లి మహేష్ (30) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహేష్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పట్టుకొమ్మలన్నారు. ఆపదలో వారికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి, పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కూకట్ల యాకన్న, ధర్మారపు యాకయ్య, మల్లేశం తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు















- మానుకోటలో 94.47 శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో లో ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల సరళిని అదనపు కలెక్టర్ వీరబ్రహ్మం ఎస్పీ రామ్‌నాథ్‌కేకన్ పరిశీలించారు. ఉదయం 8 నుంచి 4 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. మానుకోటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల హైస్కూల్ మైదానంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం ఓట్లు 1663కి గాను 1571 పోలయ్యాయి మొత్తం 94.47 శాతం పోలింగ్ అయింది. ఉదయం 10 గంటలకు 213 ఓట్లు పోల్‌కాగాగాక 12.81శాతం పోలయ్యాయి. 12 గంటల వరకు 790 ఓట్లకు గాను 47.50 శాతం పోలయ్యాయి. రెండు గంటల వరకు 1312 ఓట్లు పోల్‌గాక 78.89 శాతం పోలయ్యాయి. సాయంత్రం నాలుగు గంటల వరకు మొత్తం 1571 ఓట్లు పోల్ కాగా పోలింగ్ శాతం 94.47 నమోదయింది.

గూడూరు:

ఏజెన్సీ మండలాలైన గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ, గూడూరు, గంగారం మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌ల్లో గూడూరు మండలంలో 90 ఓట్లకు 82 పోలింగ్ తో 91 శాతం, కొత్తగూడెం మండల కేంద్రంలో 113 ఓట్లకు లకు 106 పోలింగ్ తో 94 శాతం, గంగారం మండల కేంద్రంలో 39 ఓట్లకు 39 పోలింగ్ కాగా 100 శాతం పోలయ్యాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లను ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పహార మధ్య పోలింగ్ కొనసాగింది.

మరిపెడ:

నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి, గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన 49వ పోలింగ్ కేంద్రంలో 90 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఈపోలింగ్ పరిధిలో 91 మంది ఓటర్లు ఉండగా 64 మంది పురుషులు, 26 మంది మహిళలు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఈఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. కాగా ఈపోలింగ్ కేంద్రాన్ని తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్ సందర్శించి పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఓటింగ్ కోసం వచ్చిన ఉపాధ్యాయులకు బిజెపి ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థుల ఏజెంట్లు ప్రలోభాలకు గురిజేసినా భయపడకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును ఉపాధ్యాయులు ఉపయోగించుకున్నారు. ఈకార్యక్రమంలో సీఐ ఎస్.రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై బొలగాని సతీష్‌గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఆర్.శరత్‌చంద్ర, పోలింగ్ అధికారులు, పాల్గొనగా, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.రవి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ, రెవెన్యూ , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

బయ్యారం:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రంలో మండలంలోని 85 ఓట్లకి 76 ఓట్లు పోలైనట్లు, 89. 41 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు తెలిపారు.

పెద్దవంగర:

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల ప్రెసిడింగ్ అధికారి కృష్ణవేణి తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 34 మంది ఓట్లకు గానూ, 33 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈఎన్నికల్లో మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని తొర్రూర్ సీఐ గణేష్ సందర్శించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై క్రాంతి కిరణ్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

గార్ల:

ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన 60 నెంబరు పోలింగ్ బూత్‌లో 156 మందికి గాను 144 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల పీవో మహబూబ్ ఆలీ వెల్లడించారు. మొత్తం ఉపాధ్యాయుల ఓటర్ల జాబితాలో 157 ఉపాధ్యాయ ఓట్లకు గాను డబుల్ ఎంట్రీ పేరు ఉండటంతో ఒక పురుష ఓటర్‌ను తొలగించగా, 156కు గాను 108 పురుషులు, 36 మంది మహిళ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఎస్సై ఎస్.కె.రియాజ్ పాషా అధ్వర్యంలో పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేసి పటిష్ట భద్రత నిర్వహించారు. రెవెన్యూ శాఖ, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్ అధ్వర్యంలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఎర్పాటు చేసారు.

నెల్లికుదురు:

మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో 91 శాతం ఓటింగ్ పోలైనట్లు పోలింగ్ ఆఫీసర్ రాజేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు పురస్కరించుకొని మండల కేంద్రం పోలింగ్ కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎన్నికలలో 91 శాతం ఓటింగ్ పోలయినట్లు తెలిపాడు. మండల వ్యాప్తంగా 45 ఓట్లకు గాను 41 ఓట్లు పోలయ్యాయన్నారు. ఎస్ఐ చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

పెద్దల సభకు మేధావులే వెళ్లాలి



- అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపు తథ్యం
- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి

నవతెలంగాణ-తొర్రూర్

రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్దల సభకు మేధావులే వెళ్లాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి సందర్శించి ఎన్నికల సర్వే నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు అభ్యర్థులు ఈఎన్నికలలో కూడా మద్యం, డబ్బులు పంపిణీ చేయడం సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయన్నారు. ఇది అవాంఛనీయ విధానమని, భవిష్యత్తులో డబ్బులు ఉంటేనే పోటీ చేయాలనే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. ఇలాంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలంటే అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలవాలని ఉపాధ్యాయులు విశ్వసించారన్నారు. అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో అలుగుబెల్లి నర్సిరెడ్డి పాత్ర ఉందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు ఉద్యమకారులను గెలిపించుకుంటే బాగుంటుందన్నారు. ఉద్యమకారులను, నిజాయితీపరులను ఈఎన్నికల్లో గెలిపించాలన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపు తథ్యమని, మంచి మెజారిటీతో గెలుపొందుతారన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శి రమేష్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి జనార్దన్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సబియా భాను, జ్యోతి, టీఎస్ యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షులు చైతన్య, మండల కార్యదర్శి రాయలు, వెంకటేశ్వర్లు, యకయ్య, వంశీకృష్ణ, రంజిత్, బాలునాయక్, పార్వతి రాథోడ్, భాస్కర్, మహేష్, ప్రభాకర్, హేమాద్రి, సీఐటీయూ నాయకులు బొల్లం అశోక్, యాకయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా శ్రీ ఆగష్టేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గుట్టపైన శ్రీ ఆగష్టేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు పలు గ్రామాల నుండి భారీగా తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ఆకాశ మార్గాన దివ్యమైన ప్రకాశం దర్శనం ఇచ్చే జ్యోతి స్వరూపుడు శివగలింగేశ్వరుడు అని పూజారి ప్రసాద శర్మ కొనియాడారు. ఈ వివాహంలో పాల్గొన్న భక్తులకు మోక్షం కలుగుతుందన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను పుస్తె మట్టలు తీసుకొచ్చి పెండ్లిపీటలపై రావుల శ్రీనివాసరెడ్డి దంపతులు, తల్లాడ రజనీకాంత్-లక్ష్మిసౌజన్యలు కూర్చున్నారు. అబ్బాయి పాలెం, మరిపెడ (బంగ్లా) పుర ప్రముఖులు భారీగా తరలివచ్చారు.

భారీగా తరలివచ్చిన భక్తులు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అబ్బాయి పాలెం గుట్టపైన జరుగుతున్న రెండవ రోజు జాతరకు ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం వరంగల్, మహబూబాద్ జిల్లాల ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వాహనాలు జనం మధ్యలో రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది, పోలీసులు రాకతో లైన్ క్లియర్ అయింది. వచ్చిన భక్తులకు స్వచ్ఛంద సంస్థలు వాటర్ బాటిల్, పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. కాగా ఈ జాతరకు వచ్చిన భక్తులకు అబ్బాయిపాలెం పల్లె దావఖాన వారి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అట్లాగే వడదెబ్బ తగిలిన వారికి ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుదర్శన్ ఎంఎల్‌హెచ్‌పీ తరణి, ఏఎన్ఎం చంద్రకళ, జ్యోతి, తదితరులు ఉన్నారు.

జన్నారెడ్డికి భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలి

- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలని ప్రదేశ్ కాంగ్రెస్ కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ దశాబ్ద కాలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబంకు ఒక పెద్ద దిక్కుగా ఉంటూ జిల్లాలో పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా కష్టసుఖాలలో ఆదుకున్న వ్యక్తి జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కుటుంబం ఒకటేనన్నారు. .మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 5 గురు ఎమ్మెల్యే లకు అత్యధిక మెజార్టీని ఇచ్చి గెలిపించిన ఘనత కేవలం ఆయనకే దక్కిందన్నారు. అన్నారు. అలాంటి సీనియర్ నాయకుడు ఎంతోమంది ఎమ్మెల్యేలను ఎంపీలను, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లను వివిధ రకాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అధిక మెజార్టీ ఇచ్చిన వ్యక్తి భరత్‌చందర్ రెడ్డి అని అతడికి ఎమ్మెల్యే కోటాలోని తప్పనిసరిగా ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులు, కోరుకుంటున్నారన్నారు. ఏఐసీసీ, పీసీసీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి భరత్ చందర్‌రెడ్డి కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవీని ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

- ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రం నెల్లికుదురులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .నెల్లికుదురులో గురువారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఎస్సీ కాలనీ వద్ద ఇసుక ట్రాక్టర్ ఎదురుగా వస్తుందని, దానిని ఆపి పరిశీలించగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిపారు. దీంతో డ్రైవర్ గునిగంటి ఉమేష్, ఓనర్ కర్నె సాయిలుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఉపేక్షించమని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తే ఎంతటి వారనైనా సహించేది లేదని తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ఉపాధ్యాయులు

నవతెలంగాణ-గార్ల:

ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తమ ఓటు హక్కును స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారి లో టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.శివ, యూటీఎఫ్ నాయకులు ఎం.సుందర్‌కుమార్, ఎటీఎఫ్ నాయకులు ఎం.రామచంద్రు, చింతనిప్పు రమేష్ తదితరులు ఉన్నారు

ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం/గార్ల:

ప్రమాదవశాత్తు జారిపడి అను మానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన వైన్ షాపులో సిండికేట్ వ్యవహారంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న కత్తి జంపన్న(46) మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామ శివారులోని సీతంపేట చెరువు కట్ట వద్ద ప్రమాదవశాత్తు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సీతంపేట చెరువు కట్ట మీద గార్ల మండలానికి చెందిన మరో ముగ్గురు గుమాస్తాలు కలిసి బుధవారం రాత్రి దావత్ చేసుకున్నారు. అక్కడి నుంచి తిరిగి వస్తున్న క్రమంలో చెరువు కట్టపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు ఆముగ్గురు వ్యక్తులు తెలిపారు. జంపన్న మృతిపై అనుమానాలు ఉన్నట్లు బంధువుల ఫిర్యాదు మేరకు గార్ల పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని గార్ల పోలీసులు పరిశీలించారు. సంఘటన స్థలంలో గుమాస్తాలకు చెందిన మూడు ద్విచక్రవాహనాలు, మద్యం బాటిళ్ల వున్నాయని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం జంపన్న మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

డెకరేషన్ గోదాంలో అగ్నిప్రమాదం..

రూ.పదిలక్షల ఆస్తి నష్టం..

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి మెరుగు భరత్ సౌండ్స్ అండ్ డెకరేషన్ టెంట్ హౌజ్ గోదాంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న నివాసులు మంటలు చెలరేగడంతో వెంటనే భరత్ సౌండ్స్ వారికి సమాచారం అందజేశారు. అప్పటికే తీవ్రమైన మంటలు రావడంతో యువకులు ధైర్యంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు గోదాంలో నిల్వ ఉన్న ఎల్ఈడీ లైటింగ్‌వైర్లు, సర్వీసు వైర్లు, సౌండ్ సిస్టం తదితర ఎలక్ట్రికల్ సామాన్లు, డెకరేషన్‌కు సంబంధించిన సరుకులు పూర్తిగా దగ్ధమయ్యాయి. రూ.10 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు మెరుగు భరత్ తెలిపారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన నాయకులు

మండల కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని గూడూరు కాంగ్రెస్ నాయకులు పరమర్శించారు. డెకరేషన్ వస్తువులను కోల్పోయిన బాధితుడు మెరుగు భరత్‌తో మాట్లాడి ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకున్నారు. ఈపరామర్శలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, బ్లాక్ ఉపాధ్యక్షులు పెసరి శివ, మాజీ ఎంపీపీ సునావత్ రమేష్, కాంగ్రెస్ నాయకురాలు ఐలబోయిన సమ్మక్క, మాజీ వార్డు సభ్యులు శివలు పాల్గొన్నారు.

శ్రీనుగౌడ్‌కు చిలువేరు పరామర్శ..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారు శ్రీనుకు ఇటీవల పక్షవాతం వచ్చి వరంగల్ హాస్పిటల్ నుండి తిరిగి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న చిలువేరు సమ్మిగౌడ్ గురువారం వారింటికి వెళ్లి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఇకనుండి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, ఫిజియోథెరపీ ద్వారా త్వరగా కోలుకుంటావని, ఇక నుండి అన్ని విధాల మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో చీకటి కిరణ్, బండారు గోపి పబ్బతి సారంగం, మోరపాక యాకయ్య, రేగుల వెంకటరమణ, ఎసల్ల సత్యనారాయణ, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం ఫిబ్రవరి 28, 2025

ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి మహాశివరాత్రి ఉత్సవాలను దేవాలయ చైర్మన్ శంగారపు రంగాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజారి రాకేష్ చారి స్వామి వారికి ప్రత్యేక పూజలతో భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. శివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని స్వామిని దర్శనం చేసుకుని జాగారాలు చేశారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు పరామర్శ

నవతెలంగాణ- ములుగు



గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పండుగ సునీల హైదరాబాదులోనీ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గరువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని కోరారు. రాత్రి వేళలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని ప్రజలను కోరారు. ఆయన వెంట ప్రదీప్ బాబు, తదితరులు ఉన్నారు.



డ్రోన్ నిఘాలో...
ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

నవతెలంగాణ-వెంకటాపురం

ఖమ్మం, వరంగల్, నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలవేళ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం సర్కిల్ పరిధిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎన్నికలవేళ మావోయిస్టులు ఎటువంటి చర్యలకు పాల్పడకుండా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ గురువారం పరిశీలించారు. వెంకటాపురం, వాజేడు మండలాల్లో పోలింగ్ స్టేషన్ల వద్ద ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టారా అని సీఐ బండారి కుమారుని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెంకటాపురం మండలంలో 29 ఉపాధ్యాయ ఓట్లు ఉన్నాయి. 18 మంది పురుషులు 11మంది మహిళా ఉపాధ్యాయులు ఉండగా 27 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం మీద 93.10 శాతం పోలింగ్ నమోదయింది. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. వెంకటాపురం ఎస్సై తిరుపతిరావు, వాజేడు ఎస్సై రాజకుమారు ఉన్నారు.

95.5 శాతం పోలింగ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం జరిగిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 46 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 44 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పోలింగ్ అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల సరళి జరిగింది. వెబ్‌క్యామ్ ద్వారా ఎన్నికల అధికారులు పోలింగ్‌ను పరిశీలించారు. మండలంలోని పోలింగ్ కేంద్రం వద్ద సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై, తాజొద్దీన్ భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఆర్‌పీఎఫ్, సివిల్ సిబ్బందితో పహారా ఏర్పాటు చేశారు. అనుమతి లేనిది ఎవర్ని కూడా లోనికి అనుమతి ఇవ్వలేదు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్...

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 63 ఓట్లు కాగా, 58 ఓట్లు పోలింగ్ జరిగి, 89శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లను కరీంనగర్, నల్గొండలో భద్రపరుస్తామని మార్చి3 న ఓట్లు లెక్కింపు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్ జే సురేష్ బాబు, ప్రిసైడింగ్ ఆఫీసర్ మనోజ్ కుమార్, ఏపీవో దాదా సింగ్, ఎం ఆర్ ఐ డేగల సాంబయ్య, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని చర్యలు చేపట్టారు.

ముగిసిన ఉపాధ్యయ ఎమ్మెల్సీ ఎన్నికలు

నవతెలంగాణ-మంగపేట

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. నల్గొండ, వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం ఓటు హక్కు కలిగి ఉన్న ఉపాధ్యాయులు ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి నేతృత్వంలో పోలింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలు జరుగుతున్నంత సేపు తహసిల్దార్ తోట రవీందర్ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. మండలంలో మొత్తం 95 ఓట్లలో పురుషులు 57 మంది మహిళలు 31 మంది మొత్తం 88 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం మీద మండలంలో 92.63 శాతం ఓటింగ్ జరిగినట్లు తహసిల్దార్ రవీందర్ తెలిపారు.

కట్టుదిట్టమైన భద్రత

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా వాజేడు మండలంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనియమైన సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే ఉద్దేశ్యంతో వెంకటాపురం, వాజేడు, పేరూరు పోలిస్‌స్టేషన్ పరిధి పలు ఏజెన్సీ గ్రామాలను, అటవీ ప్రాంతాలలో ముందస్తు భద్రతా చర్యల దృష్ట్యా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మావోయిస్టు కదలికలపై డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేశారు. మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని పోలింగ్ కేంద్రాన్ని ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ సందర్శించారు. వెంకటాపురం సిఐ బండారి కుమార్,ఎస్సైలు రాజ్ కుమార్, కే తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మంగపేట

బీసీ సంక్షేమ సంఘం నూతన మండల శాఖను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన నక్క యాకయ్య గౌడ్ ను మండల శాఖ నూతన అధ్యక్షునిగా నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిపాక రాము జారి చేసిన నియామక పత్రాన్ని అందజేశారు. ఉపాధ్యక్షునిగా తోట అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా చిప్ప రోహిత్ కుమార్ కోశాధికారిగా పూజారి సతీష్ ప్రచార కార్యదర్శిగా కుదురుపాక చిట్టిబాబు గౌరవ సహాదారుడుగా బండపల్లి రవీందర్‌గౌడ్, సభ్యులుగా బట్ట నరసింహరావు, కట్టుకోజు ప్రశాంత్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన యాకయ్యా గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కుల కోసం తనవంతు పోరాటాన్ని చేస్తానని వెల్లడించారు.

ముగిసిన 'ఎమ్మెల్సీ' ఎన్నికల పోలింగ్

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ శర్మ గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ, భద్రతా చర్యలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవస రమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? అధికారులు విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా? వంటి అంశాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శ కంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ శాంతి భద్రతల నడుమ సజావుగా కొనసాగుతుందని తెలిపారు. తహసీల్దార్ నాగరాజు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

రేగొండ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం రేగొండ, గోరుకొత్తపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. రేగొండ మండల కేంద్రంలో 65వ పోలింగ్ కేంద్రాన్ని భూపాలపల్లి జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. అధికారులను ఎన్నికల సరళిని అడిగి తెలుసుకున్నారు. రేగొండ 65వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 37 ఓట్లు ఉండగా 35 ఓట్లు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రేగొండ తాహసిల్దార్ శ్వేతారావు తెలిపారు. అలాగే గోరుకొత్తపల్లి మండలంలో 25 ఓటర్లు ఉండగా 25 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు 100శాతం ఓట్ల నమోదు అయినట్లు తాహసీల్దార్ వీరభద్రం తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద రేగొండ ఎస్సై సందీప్ కుమార్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పీ పరిశీలన

చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో గురువారం జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాన్ని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న శైలి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రవణ్ కుమార్



పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

58 ఓట్లకు 55 ఓట్లు పోలింగ్ : ఆర్డీఓ, డీఎస్పీ

గణపురం : గణపురం మండలంలో ఎమ్మెల్సీ ఓట్లు ప్రశాంతంగా ముగిసాయి. గురువారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓట్లు పోలింగ్ జరగగా పోలింగ్ కేంద్రాలను భూపాలపల్లి ఆర్డీవో రవి. డిఎస్‌పి సంపత్‌రావు పరిశీలించారు. మొత్తం 58 ఓట్లు ఉండగా సాయంత్రం నాలుగు గంటల వరకు 55 ఓటు పోలయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9:30 వరకు కూడా ఓట్లు వేసేందుకు ఎవరు రాలేదు. 9:30 తర్వాత ఓట్లు వేసేందుకు వచ్చి ఓట్లు వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై రేఖ అశోక్ భారీ బందోబస్తు నిర్వహించారు.

మల్హర్‌లో 75.34 శాతం

మల్హర్‌రావు : కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఓటగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మండలంలోని కొయ్యూర్ ఎమ్మార్సీ భవనంలో పోలింగ్ కేంద్రం 497లో మందకోడిగా సాగింది. మండలంలో మొత్తం 584 ఓట్లు ఉండగా 440మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 297 స్త్రీలు 143 మంది ఓటు వేయగా మండలంలో 75.34 శాతం పోలింగ్ నమోదైనట్లుగా మండల వ్యవసాయ, ఎన్నికల అధికారి శ్రీజ వెల్లడించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ ను విధించి, భారీ బందోబస్తును కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్



చిట్యాల : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగినట్లు తహసిల్దార్ నల్లబెల్లి హేమా తెలిపారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 63లో 44 మంది ఉపాధ్యాయులకు గాను 41 మంది ఉపాధ్యా యులు తమ ఓటు హక్కును వినియోగించినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ సరళిని భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్ ఆర్డిఓ రవి డిఎస్పీ సంపత్ కుమార్ పరిశీలిం చారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత పోలింగ్ బూత్‌కు సీజ్ చేసి వాహనంలో జిల్లా కేంద్రానికి తరలించారు. ఆర్ఐ భాస్కర్ల రాజు పంచాయతి కార్యదర్శి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

8.32శాతం పోలింగ్

మహదేవపూర్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పిఎస్ నెంబర్ 495 పట్టభద్రులు 610 ఓటర్లకు గాను 371 పురుషులు 119 మహిళలు మొత్తంగా 490 పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లలో పిఎస్ నెం బర్ 270 టీచర్ 14 మందికి గాను 13 మంది పురుషులు ఓటు హక్కును వేశారు. 80.32శాతం పోలింగ్ అయినట్లు తాసిల్దార్ ప్రలాద రాథోడ్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహాదేవపూర్ సీఐ రామచంద్ర రావు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పలిమెల మండలంలోని 38 పట్టభద్రుల గాను 34 మంది ఓటు హక్కును వినించుకున్నారు. ఒకే ఒక టీచర్ అభ్యర్థి ఓటు హక్కును వేయించుకున్నారు. కాటారం మండలంలోని 40 టీచర్ అభ్యర్థులు 36 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 25 మహిళలు 11 మంది 656 పట్టభద్రుల గాను 442 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా 74.80శాతం పోలైనట్లు ఎన్నికల



అధికారి తెలిపారు.

శ్రీనుబాబు పరిశీలన

మల్హర్‌రావు: కరీంనగర్,మెదక్,ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ టీచర్,గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు గురువారం కాటారం,మల్హర్, మహాముత్తారం మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను చుట్టిముట్టారు. పోలింగ్ కేంద్రాల ఆవరణలో కాంగ్రెస్ నాయకులను కలిశారు. తమ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి పడుతున్న ఓట్లపై ఆరా తీశారు. భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డి విజయం ఖాయమైయిందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య,పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,మత్స్యశాఖ, జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యూత్ డివిజన్ కార్యదర్శి రాహుల్, జిల్లా కార్యదర్శి అయిత రాజిరెడ్డి,మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి సవేందర్, నాయకులు కేశారపు చెంద్రయ్య, అజ్మీరా రాజు నాయక్ ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

టేకుమట్ల : ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు టేకుమట్ల మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. ఉపాధ్యాయులు వారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. పోలింగ్ ముగిసే సమయానికి కేంద్రం లోపల ఉన్న ఉపాధ్యా యులకు ఓటు వేసే అవకాశం కల్పించారు. పోలింగ్ కోసం ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంతరాలు జరగకుండా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

ఎన్నారైతో విద్యార్థుల ముఖాముఖి, ఇష్టాగోష్టి చర్చ

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు గురువారం ఎంఎస్ జెనీఫర్ లాడ్సన్, అమెరికన్ ఎంబసీ కౌన్సిల్ జనరల్ ఆఫ్ హైదరాబాద్ ఇండియా, ఎన్నారై కాటాపూర్ మాజీ విద్యార్థి ప్రముఖ పారిశ్రామికవేత్త రవి పులితో విద్యార్థులకు వారి అభివృద్ధిపై ముఖాముఖి, ఇష్టా గోష్టి చర్చ నిర్వహించారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శించిన అనంతరం అమెరికన్ ఎన్నారై రవి పులి గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులచే మాట ముచ్చట వారి భవిష్యత్తు ఎలా ఉండాలి ? ఏం చదువుకోవాలి ? ఎలా చదవాలి ?చదువులో అంచలంచెలుగా ఎలా ఎదగాలి ? అనే అంశంపై అమెరికన్ అంబర్ సి కౌన్సిల్ జనరల్ ఆఫ్ హైదరాబాద్ ఆఫ్





ఇండియా జెనీఫర్ లాడ్సన్‌తో సంభాషించారు. విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఆనందంగా విద్యనభ్యసించాలని వారు సూచించారు. విద్యతోనే భవిష్యత్తు నిర్మితమై ఉంటుందని చెప్పారు. భవిష్యత్తు నిర్మాణం మన గురువుల చేతిలో ఉంటుందని, వారి అడుగుజాడల్లో నడుస్తూ భవిష్యత్తు నిర్మించుకోవాలని కోరారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవడంలో మెలకువలు, ఇన్స్పిరేషన్‌గా వారి సంభాషణ బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్న, ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డిఓ వెంకటేష్, టూరిజం చైర్మన్, ఉపాధ్యాయులు శ్రీదేవి, సక్రు నాయక్, కాటాపూర్ మాజీ సర్పంచ్ పులి నరసయ్యగౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పైడాకుల అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి గుండెబోయిన నాగ లక్ష్మీ

నవతెలంగాణ -ములుగు



బీసీల కోసం ఏంతో కష్టపడే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల ఆకుల అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి గుండెబోయిన నాగలక్ష్మీ అనీల్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని గురువారం కోరారు. రాజకీయ ప్రస్థానం సామాజిక కార్యకర్త నుంచి జిల్లా నాయకులుగా ఎదిగిన బీసీ బిడ్డ అశోక్ అన్నారు. ములుగు నియోజకవర్గ స్థా నంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అన్నారు. ప్రతి రోజు ప్రజలకోసం పరితపించే గొప్ప వ్యక్తి అన్నారు. కరోనా కష్టకాల సమయంలో ప్రజలకు బయటికి వెళ్లలేని పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రజలకోసం తన కుటుంబాన్ని పక్కకు పెట్టి నిత్యావసర సరుకులు పంపిణీ చేశాడన్నారు. అలాగే ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నాడని, అశోక్‌కు బీసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని వారు కోరారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

వరంగల్ 2 డిపో డియం వి జ్యోత్స్న

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా పరిధిలో నేడు జరిగే డయల్ యువర్ డీఎం టిజి ఆర్టిసి డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమంను దిగ్విజయంం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్టీసీ డిఎం వి జ్యోత్స్న గురువారం తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 1:00 గంట వరకు టిజి ఆర్టిసి వరంగల్ 2 డిపోలో డయల్ యువర్ ఆర్టిసి డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లా పరిధి ప్రయాణికులు 99592 26048 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యల ను టిజి ఆర్టిసి, వరంగల్ 2 డిపో డీఎంకు సలహాలు సూచనలు తెలియజేయవచ్చన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు.

చెట్టును ఢీకొట్టిన కారు.. వ్యక్తి మృతి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లాలో వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగింది. పస్రా టూ తాడ్వాయి మధ్యలో 163వ జాతీయ రహదారిపై ఈ రోడ్డు ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళ్తే మంగపేట మండలానికి చెందిన కిరాణం వ్యాపారి బోల్ల ప్రసాద్ (45) నిన్న మహా శివరాత్రి సందర్భంగా మంగపేట నుండి వెంకటాపూర్ మండలం, పాలంపేట రామప్పలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు చూసేందుకు వెళ్లారు. అనంతరం తిరిగి వస్తున్న క్రమంలో పస్రా దాటి తాడ్వాయి 163 జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న ఇసుక లారీని తప్పించబోయి కారు వేగంతో రోడ్ సైడ్ దిగి చెట్టును బలంగా ఢీకొట్టింది. దీంతో ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందగా, సిద్దంశెట్టి శ్రీనివాస్, రామ సుబ్బా శర్మ, శామకూరి వెంకటేష్‌కు కాళ్లు విరిగి తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడ్డ వారిని ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి కేసుదర్యాప్తు చేస్తున్నారు. మహాశివరాత్రి వేళ జరిగిన ఘటనతో ప్రసాద్ మృతి చెందగా కుటుంబంలో విషాదం నెలకొంది.

స్వచ్ఛందంగా బంద్ పాటించిన వర్తకులు

నవతెలంగాణ-మంగపేట

శివరాత్రి వేడుకలు తిలకించేందుకు వెంకటాపురం మండలం రామప్పకు వెళ్లి తిరివస్తుండగా గురువారం తెల్లవారు జామున తాడ్వాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన వర్తకుడు బోల్ల ప్రసాద్ (46) మృతి చెందాడు. కాగా ప్రసాద్ మండల కేంద్రంలో ఎన్నో ఏళ్ళుగా హెూల్ సేల్ కిరాణా షాపు నిర్వహిస్తూ తన వ్యక్తిత్వంతో మంచి మాట తీరుతో మండల వ్యాప్తంగా ప్రజలకు సుపరిచితుడు ప్రసాద్.ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించడం ప్రజలను విస్మయానికి గురిచేసింది. మండల కేంద్రంలోని వర్తకులు ప్రసాద్ మరణం పట్ల సంతాపం తెలుపుతూ గురువారం స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి.. మంత్రి నివాళి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కామారం గ్రామానికి చెందిన ప్రభుత్వ బుధవారం గుం డెపోటుతో అకస్మికంగా మృతిచెందారు. వారి కుటుంబాన్ని గురువారం మంత్రి డాక్టర్ సీతక్క పరామర్శించి ఓదార్చారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలిపారు. అనంతరం ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఉపా ధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు రాలు రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ముంద్రాతి రాజశ్రీ, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి స్నేహితుల సన్మానం

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో బుధవారం వైద్య విద్యార్థి వేముల చరణ్ తేజను నియర్ అండ్ డియర్ ఫ్యామిలీ ఫ్రెండ్స్ ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడైన వేముల స్వామి. రమ. కుమారుడు వేముల చరణ్ తేజ.2024 లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. కాగా నిజామాబాద్ లోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్నాడు. పాత మిత్రులైన తోటి వైద్య బ ందం కుటుంబ సమేతంగా హాజరై చరణ్ తేజ ను బోకే ఇచ్చి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య బ ందం ఆర్ఎంపి పి.ఎం.పి మండల అధ్యక్షుడు నడిగోటి రాములు. జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ జిల్లా కోశాధికారి దౌడు రమేష్ .జిల్లా ఉపాధ్యక్షులు దూలం కుమార్ గౌడ్. మండల కోశాధికారి ఎండి అజ్మత్. మండల ఉపాధ్యక్షులు ఒడపెల్లి భాస్కర్. కర్రు రఘు. సహాయ కార్యదర్శి ఐత శ్రీధర్. ధనంజయ. నగేష్. రాచర్ల రామక ష?. కడారి మహేందర్. సంధ్య. తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలం నాచారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిదురాల పురుషోత్తం, ఇటీవల అనారోగ్యంతో, రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పలువురు వేముల సంతోష్, ఉప్పుల రాజు, శంకర్ కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ గురువారం పరామర్శించారు. అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, మంథని మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పుట్టపాక శ్రీనివాస్, నాచారం మాజీ సర్పంచ్ కాసాని రామయ్య,యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు యాదగిరావు, కుమ్మరి సది, ముత్యాల రాజేందర్, గాదె భాస్కర్, పాషా , ఆకుల సమ్మయ్య, సుధాకర్, కాశవేని వెంకయ్య, కుమార్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఆలం సత్యం ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని ముకూనూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కల్లురి సునీత కుటుంబాన్ని గురువారం మాజీ సర్పంచ్ ఆలం సత్యం పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్తయ్య, పొడెం సురేందర్, పులిసే సత్యం, గ్రామ పెద్దలు అటం శ్రీను, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర జాతర సందర్శకులకు అన్నదానం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కృష్ణరావుపేట గ్రామంలో బుధవారం గురువారం శ్రీ రాజరాజేశ్వర జాతర ఘనంగా జరిగింది. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రెండు రోజులుగా జరిగిన జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి భీముని రాజక్క, ముంజం లక్ష్మి సమ్మయ్య, బీసీల లింగక్క, మల్లయ్య, రత్నలక్ష్మి, రాజు రెడ్డి,ఆర్ఎంపీ డాక్టర్ కలవచర్ల రాజు అంబటిపల్లి, సూరారం, ఎనకపల్లి, రాపల్లి కోట ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు బారీగా తరలొచ్చారు.

ఘనంగా మహా అన్నపూజ

నవతెలంగాణ-గణపురం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో బుధవారం లింగోద్భవ, రుద్రాభిషేకం అనంతరం గురువారం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహా అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ వినయ్, నాగరాజు, విజయ్ కుమార్, శంకర్ లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహా అన్న పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కొప్పుల పిచ్చమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందగా అదే గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, యువత, రైతులు, కార్మికులు కలిసి రూ.29,150 ఆర్థికసాయంగా కుటుంబ సభ్యులకు అందించారు. పిచ్చమ్మ మృతదేహంపై సీపీఐ(ఎం) కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పూల మాలలతో ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతిని తెలిపారు.

చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి..

నవతెలంగాణ-తొర్రూర్

చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి సందర్భంగా డివిజన్ కేంద్రం తొర్రూర్‌లో జరిగింది. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానోతు నదీశ్వర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడి అతి చిన్న వయసులోనే అమరుడుడైన మహనీయుడు ఆజాద్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో బానోతు రామచందర్, బి.రవీందర్, అజ్మీరా సిద్ధు, ధరావత్ నవీన్, మహేష్. రోహిత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఎస్సీ వర్గీకరణ పోరులో భాగమై భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వారిని స్మరిస్తూ మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఉద్యమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు గ్రామ గ్రామాన ఘనమైన నివాళులర్పించి మాదిగ వాడల్లో సంస్మరణ సభలు ఏర్పాటు చేసి వారి త్యాగాలను గుర్తుచేస్తూ కీర్తించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంద విభాగాల శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నాగేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, తాళ్లపల్లి ఎల్లస్వామి మాదిగ, కంతి రాము మాదిగ, కందుకూరి వినయ్ టోనీ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

- 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి గ్రామానికి చెందిన యాటల ఆగయ్య ఇటీవలే మృతి చెందడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి మల్లయ్య ఆగయ్య చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసరకులను అందజేశారు. ఈసందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల జనహిత సేవా కార్యక్రమాల స్ఫూర్తితో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ చేయూతనందిస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌపాటి రవి, ఎడవల్లి సుభాష్, జి.సాంబయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, డాక్టర్ గద్దల యాక సోమయ్య, గాదెపాక రామచందర్, రెహమాన్, కుమార్, మైసయ్య, యాటల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కారులో వచ్చి.. పట్టపగలు చోరీ..

- ఇంటి తాళం పగలగొట్టి రూ.10 వేలు, చెవిదిద్దులు అపహరణ
- దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత
- కారులో రూ.2 లక్షల విలువైన వెండి ఆభరణాలు ఉన్నట్లు గుర్తింపు





నవతెలంగాణ-మరిపెడ

విలువైన కారులో వచ్చిన ఓ దొంగ మహారాజుఖవ పట్టపగలు ఇంటి తాళం పగలగొట్టి చోరీకి యత్నించాడు. గమనించిన స్థానికులు వెంబడించి దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు. దేహశుద్ధి చేసి కారును, దొంగను 100కు ఫోన్ చేసి మరిపెడ పోలీసులకు అప్పగించారు. ఈసంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్టేజితండా గ్రామ పంచాయతీ పరిధిలోని కుడియా తండాలో గురువారం పట్ట పగలు చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కుడియాతండాకు చెందిన గుగులోతు మంగ్యా ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పక్కనే ఉన్న తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా మిర్చి తోట వద్దకు వెళ్లారు. ఓ కారులో ఒంటరిగా వచ్చిన వ్యక్తి తాళం వేసి ఉన్న ఇంటి ముందు కారును ఆపాడు. అనంతరం ఇంటి తాళం పగుల గొట్టి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్న రూ.10 వేల నగదు, చెవిదిద్దులు దొంగిలించాడు. సదరు దొంగ ఇంకా ఇంట్లో విలువైన వస్తువుల కోసం వెతుకున్న క్రమంలో స్థానికులు గమనించారు. వెంటనే ఒకరికొకరు సమాచారం అందుకుని ఇంటి వద్దకు చేరుకున్నారు. స్థానికుల రాకను గమనించిన దొంగ పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించిన తండవాసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దేహశుద్ధిచేసి కారు, దొంగను 100కు డయల్ చేసి మరిపెడ పోలీసులకు అప్పగించారు. కాగా చోరీకి పాల్పడ్డ దొంగది ఖమ్మం జిల్లా మధిర మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన బండి గోపిగా గుర్తించారు. సదరు దొంగ ప్రయాణించిన కారులో సుమారు రూ.2 లక్షల విలువైన వెండి ఆభరణాలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. చోరీకి గురైన బాధిత వ్యక్తి గుగులోతు మంగ్యా పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు. ఈవిషయంపై స్థానిక పోలీసులను వివరణ కోరగా కేసు విచారణలో ఉన్నట్లు తెలిపారు.

తునికాకు సేకరణ ప్రభుత్వమే చేపట్టాలి: ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్

తునికాకు సేకరణ రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల కట్టకు రూ.6 చొప్పున చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు గురువారం మహబూబాబాద్‌లో డీఎఫ్‌వో కార్యాలయంఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బండారి ఐలయ్య అధ్యక్షత వహించగా నాయకులు ఊడుగుల లింగన్న, చింత వెంకన్న, బట్టు నాగేశ్వర్‌రావు, జంగిల్ ఓనర్స్ అన్న రామచంద్రు, నరసన్న, జంగిలి సోమ నరసన్న, దేవబంగు భిక్షం, ఇరుగు నాగన్న, చిర్ర యాకన్న, అన్నారపు హనుమంతు ఎస్‌కేబాబు, మట్టిపెల్లి వీరభద్రరావు, అంజన్న, పూణేం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థులు తార్కిక ఆలోచన పెంపొందించుకోవడం ద్వారా పరిశోధన చేయుటకు ప్రేరణ కలుగుతుందని కేంద్రీయ విద్యాలయం మహబూ బాబాద్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవపు ముందస్తు వేడుకలలో భాగంగా గురువారం సైన్స్ ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇమాముద్దీన్, భాస్కర్, రితేష్ తపస్వీ, మోసీన్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ సదస్సుకు తరలిన మాస్‌లైన్ శ్రేణులు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్ఎస్ఎస్, బిజెపిల మతోన్మాద, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా ఫిబ్రవరి 28న జరుగు అఖిలభారత సరస్సుకు మహబూబాబాద్ జిల్లా నుండి సీపీఐఎంఎల్ మాస్ లైన్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లా కంటి సూర్యంతో పాటు డివిజన్ నాయకులు ఉమగాని సత్యం, పైండ్ల యాకయ్య, తొర్రూర్ డివిజన్ నాయకులు చింత నవీన్, సెగ్యం యాకయ్య, ఈర్ల వెంకన్న, కావట్టి రమేష్, జక్కుల ఐలయ్య తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు..

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో పిట్టల పాపయ్య మృతిచెందగా ఆ కుటుంబాన్నికాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమళ్ళ రాజుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ తుళ్ళ నరేందర్‌లు గురువారం పరామర్శించి రూ.5 వేలుఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు డేగల వెంకన్న, పెరుమాండ్ల మల్లేశం, డేగల మల్లయ్య, చెన్నబోయిన శ్రీనివాస , వేణు తదితరులు పాల్గొన్నారు .

తునికాకు కట్టకు ధర ప్రకటించాలి

- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం, వరంగల్ ఏరియా కమిటీ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



50 ఆకుల తునికాకు కట్టకు రూ.ఆరు ధర ప్రకటించాలని, యుద్ధ ప్రాతిపాదికన టెండర్లు పిలవాలని, సకాలంలో పోని పనులు చేపట్టాలని, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెళ్లి కృష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించి వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో ఏకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోడి సోమయ్య, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎస్‌కే.మదార్, గూడూరు ఎస్‌డీఎల్ నాయకులు రణధీర్, సిద్ధబోయిన జీవన్, కేసముద్రం ఎస్‌డీఎల్‌సీ కార్యదర్శి కె.భాస్కర్‌రెడ్డి, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోతు ఉక్లా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పోలూరి శ్రీనివాస్, తొర్రూర్ ఎస్‌డీఎల్‌సీ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, కొత్తగూడెం ఎస్‌డీఎల్‌సీ కార్యదర్శి కందగట్ల సురేందర్, నాయకులు భూక్య శంకర్, గొగ్గల రాంబాబు, షేర్ మధు, పడిగ సమ్మయ్య శ్రీను, పిట్టల మల్లయ్య, వీరమల్ల ఉమ, అరుణ, సుమలత, భూక్య సోమేశ్ బలరాం, ఆరెం కోటమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.